




# విజయభాను






విశాఖపట్నం, ఆదివారం 09-09-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 01 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## గ్రేటర్‌లో జగన్
# తొలి అడుగు అదుర్స్

**రాజన్న బిడ్డకు అడుగడుగునా నీరాజనాలు .. మహిళల హారతులు.. పూలవర్షం**



విశాఖ సిటీః వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు జగన్‌మోహన్ రెడ్డి ప్రజా సంకల్ప యాత్ర 247వ రోజు శనివారం విశాఖ జిల్లా పెందుర్తి నియోజకవర్గంలోని జెర్రిపోతుల పాలెం శివారు నుంచి ప్రారంభమై జెర్రిపోతులపాలెం, పెదనరవ, కోటనరవ, కొత్తపాలెం మీదుగా గోపాలపట్నం వరకు కొనసాగింది. మధ్యాహ్నం వరకు పెందుర్తి నియోజకవర్గంలోనే పర్యటించిన జననేత ఆ తర్వాత కొత్తపాలెం వద్ద విశాఖపట్నంఒ పశ్చిమ నియోజక వర్గంలోకి ప్రవేశించారు. దీంతో ఆయన గ్రేటర్ విశాఖలోకి అడుగు పెట్టారు. ప్రతి చోటా ప్రజలతో మమేకమైన ఆయన వారి సమస్యలు తెలుసుకున్నారు. గురువారం సాయంత్రానికి 2908.2 కి.మి. నడచిన జగన్ శనివారం మరో 8.6 కి.మీ. నడిచి ఇప్పటి వరకు మొత్తం తరువాయి 7లో..



# తెదేపాకు ఆటుపోట్లు కొత్తకాదు

**తెలంగాణలో తెదేపా బలం చెక్కు చెదరలేదు**
**ప్రజల ఆదరాభిమానాలే తెదేపాకు తరగని ఆస్తి**
**టీ-టీడీపీ నాయకులతో ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు**

హైదరాబాద్: ఆటుపోట్లు తెలుగుదేశం పార్టీకి కొత్త కాదని ఆ పార్టీ జాతీయాధ్యక్షుడు, ఏపీ సీఎం చంద్రబాబునాయుడు అన్నారు. హైదరాబాద్ వచ్చిన చంద్రబాబు లేక్ వ్యూ గెస్ట్ హౌస్‌లో రాష్ట్ర తెదేపా నేతలతో సమావేశమయ్యారు. తెలంగాణలో ముందస్తు ఎన్నికలు వస్తే ఏ విధంగా ముందుకు వెళ్లాలన్న విషయంపై చర్చించారు. కమ్యూనిస్టులు, కోదండరాం పార్టీ వైఖరిపై నేతలను తరువాయి 2లో..








# నేడు యంగ్ లైవ్స్ ఇండియా కంట్రీ రిపోర్ట్ విడుదల

## -సెస్ సంచాలకులు ఆచార్య ఎస్.గాలబ్



వివరాలు తెలియజేస్తున్న ఆచార్య ఎస్.గాలబ్

ఆంధ్రాయూనివర్శిటీ : ఎంటర్ ఫర్ ఎకనామిక్స్ అండ్ సోషల్ స్టడీస్ (సెస్) 15 సంవత్సరాల పాటు తెలుగు రాష్ట్రాలలో నిర్వహించిన యంగ్ లైవ్స్ ఇండియా కంట్రీ రిపోర్ట్‌ను నేడు విడుదల చేయనున్నట్లు సెస్ సంచాలకులు ఆచార్య ఎస్.గాలబ్ తెలిపారు. శనివారం సాయంత్రం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు. అనంతరం మాట్లాడుతూ ఆదివారం ఉదయం ఏయూ ప్లాటినం జూబ్లీ సమావేశ మందిరంలో జరిగే సమావేశంలో రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాస రావు ఈ ప్రాజెక్టు సమగ్ర నివేదికను విడుదల చేస్తారన్నారు. కార్యక్రమంలో ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు, విక్రమ సింహపురి వర్సిటీ వీసీ ఆచార్య ఆర్.సుదర్శన రావు, సెస్ చైర్మన్ ఆచార్య ఆర్.రాధా కృష్ణ తదితరులు హాజరవుతారన్నారు.

చిన్నారుల్లో వృద్ధి, విద్య, యువత ఉపాధి, పరివరత్తన, పోషకాహారం వంటి విభిన్న అంశాలను అధ్యయనం చేయడం జరిగిందన్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలో 3 వేల మంది చిన్నారుల్లో జననం నుంచి యుక్త వయస్సు వచ్చే వరకు విభిన్న దశల్లో క్రమంగా వారి ప్రగతిని అధ్యయనం చేయడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా గ్రామీణ, పట్టణ, బాల, బాలికలు, ఎస్సీ, ఎస్టీ, బిసి,ఓసి విభాగాలుగా విభజించి అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం కలిస్తూ సర్వే నిర్వహించం జరిగిందన్నారు. ప్రాజెక్టులో భాగంగా సేకరించిన సమాచారాన్ని పూర్తిగా ప్రజలకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. వీటిపై ఎవరైనా పరిశోధనలు జరపడానికి వీలుగా అవసరమైన సహకారాన్ని సైతం అందిస్తున్నామన్నారు.

శైశవ, కౌమార, యవ్వన దశలలో వీరి పరిస్థితులను అధ్యయనం చేసామన్నారు. పోషకాహారం, పేదరికం, కుటుంబ పరిస్తితులు, ఆరోగ్యం ఎటువంటి ప్రభావాన్ని చూపాయి అనే అంశాలను నివేదికలో పొందుపరిచామన్నారు. ప్రభుత్వం అవలంభించిన పథకాలు ఎంత వరకు వారికి ఉపకరించాయి, వారి జీవితాలలో ఎటువంటి మార్పులు తీసుకువచ్చాయి అనే విషయాలను సైతం అధ్యయనంలో గమనించామన్నారు. భారత దేశంలో పాటు వియత్నాం, పెరు. ఇథియోపియా దేశాలలోఈ ప్రాజెక్టును యుకెకు చెందిన డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇంటర్నేషనల్ డెవలప్ మెంట్ నిర్వహించిందన్నారు. దీనికి సారధ్యాన్ని సెస్ వహించగా, శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం, సేవ్ ద చిల్డ్రన్ సంస్థలు సహకారం అందించాయన్నారు. యుకెలోని ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ సమన్వయం పరచిందన్నారు. కార్యక్రమంలో ఏయూ పాలక మండలి సభ్యులు ఆచార్య ఎం.ప్రదాద రావు, డాక్టర్ పి.ప్రుద్వీకర్ రెడ్డి, ఆచార్య నాగభూషణం, ఆచార్య వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### టీడీపీ విజయానికి

# బూత్ కన్వీనర్లు కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న చింతకాయల విజయ్

గొలుగొండ : రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో టీడీపీ విజయానికి బూత్ కన్వీనర్లు కృషి చేయాలని మంత్రి తనయుడు, అయ్యన్న యువసేన అధ్యక్షులు చింతకాయల విజయ్ కోరారు. మండలంలో జోగుంపేట గ్రామంలో టీడీపీ బూత్ కమిటీ కన్వీనర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విజయ్‌బాబు మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలన్నారు. సోమవారం విజయనగరం జిల్లాలో నిర్వహించే పార్టీ శిక్షణా తరగతులకు మండలంలో ఉన్న 54 బూత్ కన్వీనర్లు తప్పక హాజరు కావాలన్నారు. త్వరలో బూత్ కన్వీనర్లకు మొబైల్ అందించే దిశగా పార్టీ ఆలోచిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు, చింతకాయల రాజేష్, జెడ్పిటిసి సభ్యులు చిటికెల తారక వేణుగోపాల్, ఎంపిపి సుర్ల లక్ష్మీనారాయణ, చోద్యం సొసైటీ అధ్యక్షుడు కె.కొండలరావు, మండల సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు సుర్ల బాబ్జి, మండల యూత్ అధ్యక్షుడు బెల్లపు కొండలరావు, నాయకులు గోపాలకృష్ణ, సత్యనారాయణ పాల్గొన్నారు.

# ఆరోగ్య పారిశుధ్య సమావేశాలు విధిగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ డా.ఎం.హరిజవహర్‌లాల్



విజయనగరం: హెల్త్ మరియు శానిటేషన్ సమావేశాలు విధిగా నిర్వహించాలని జిల్లాకలెక్టర్ డా.ఎం.హరి జవహర్‌లాల్ అన్నారు. శనివారం డెంకాడ మండలం పిహెచ్‌సిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అన్ని గదులను పరిశీలించారు. రికార్డులు చూశారు. రోగుల వివరాలు అడిగారు. ఎక్కడ జ్వరాలు నమోదు అవుతున్నాయో ఆయా ప్రాంతాల్లో ప్రత్యేకశ్రద్ధతో విధులు నిర్వహించాలని అన్నారు. ఈ మండలం హాట్‌స్పాట్ జోన్‌లో ఉందని ఆసుపత్రిలో వైద్యం అందించడమే కాకుండా వర్షాకాలంలో సంభవివంచే రోగాల పట్ల వైద్యశిబిరాలు, అవగాహన కార్యక్రమాలు, నిరంతరం చేపట్టాలన్నారు. అన్ని గ్రామాల్లు ప్రత్యేక శిబిరాలు నిర్వహించాలని ఆదేశించారు. ర్యాలీలు, నిర్వహించాలని అన్నారు.ఎటువంటి వ్యాధులు సంభవించినా పూర్తి బాధ్యత వైద్యులదేనని స్పష్ట చేశారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యులు, సిబ్బంది ఆసుపత్రి కమిటీ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్‌బిఆర్ ట్రస్టు వితరణ

విజయనగరం : ధరాక్రాంతులు..పాదుషాలు, రాజులు, సేవానిరతితో అనేక ధర్మాన్ని నెలకొల్పేందుకు, విద్యాదానానికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. నేడు పేదవారికి విద్య భారమైపోతోంది. వారిని అక్కున చేర్చుకుని విద్యకు కావలసిన సాయం..చేయూత అందించేవారే కరవైపోతున్న కాలంలో ఎల్‌బిఆర్ ఫౌండేషన్ తనదైన రీతిలో తన వితరణను చాటుకుంటూ విద్యాఫలాలను అందించేందుకు ముందుకు వస్తున్నాది. ఫౌండేషన్ వ్యవస్థాపకులు తన తండ్రి భోగేశ్వరరావు పేరుమీద దానిని స్థాపించే ఎందరికో స్ఫూరిని ఇస్తున్నారు. గత నెలలో మంచి మార్కులు సాధించిన పదవతరగతి విద్యార్థుఉలకు ప్రోత్సామకాలు అందించారు. ఈనెల జిల్లాలోని జామి మండలం కుమరాం గ్రామంలో లావణ్య(9 వతరగతి) అనే నిరుపేదను ఆమె జీవితకాలం విద్యను అందించేందుకు, అలాగే ఆమె చదివిన తర్వాత కూడా వివాహాది ఇతర కార్యక్రమాలను చేపట్టేందు జీవిత కాలపు ఆర్థిక సాయాన్ని అందించేందుకు, అలాగే ఆమె ఆలనాపాలనా చూసేందుకు అక్కడ ఉన్న ప్రధానోపాధ్యాయులకు ఆమె బాధ్యతను అందించి ఆమెకు కావలసిన ఆర్థిక సహాయాన్ని అందించారు. అలాగే అదే మండలంలో ఉన్న చిల్లపాలెం ప్రాథిక పాఠశాల లో పిల్లలకు బ్యాగులు, బూట్లు, పుస్తకాలు అందించారు. ఈ కార్యక్రమాన్ని ఫౌండేషన్ వ్యవస్థాపకులు లింగం రవీద్రబాబు చేపట్టగా....తదుపరి బాధ్తను అక్కడ ప్రధానోపాధ్యాయులు సీతారామయ్య, ప్రాధిమిక పాఠశాల హెడ్‌మాష్టార్ అర్జుమహేష్ చేపడుతున్నారు.

## మాతృ భాషను మరవవద్దు : ఖలీల్‌బాబు



విజయనగరం: సామాజిక సేవానిరతితో పాటు తెలుగుభాషకోసం నిస్వార్థంగా పనిచేసే గురుప్రసాద్‌లాంటి వ్యక్తులు అరుదుగా ఉంటారని, వారిని నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని ఎ టి కె సేవాసంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు ఖలీల్‌బాబు(ఖలీలుల్లా షరీఫ్) అన్నారు. శనివారం ఉదయం ఎ.టి.కె వృద్ధాశ్రమం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా మాట్లాడుతూ మాతృభాషపై పట్టుసాధిస్తే ఇతర భాషలు నేర్చుకోవడం సులభమని, మాతృ భాషను, మాతృదేశాన్ని, మాతృమూర్తిని ఎప్పుడూ మరచి పోకూడదని, ఆ ఋణం తీర్చుకోలేనదని, సాటి వారిని ఆదుకోవడం ప్రతీ ఒక్కరూ సామాజిక బాధ్యతగా గుర్తించాలని అన్నారు. ఈ సందర్భంగా తెలుగుభాషా విశిష్ట సేవాపురస్కారాన్ని సాధించి తెలుగుభాష పరిరక్షణ కోసం కృషిచేస్తున్న సముద్రాల గురు ప్రసాద్‌ను సత్కరించారు.

## పర్యావరణ పరిరక్షణ ఏదీ

కొయ్యూరు : పర్యావరణ పరిరక్షణకు వనం మనం అంటూ ప్రచారా ఆర్భాటాలు చేసిన అటవీశాఖ వారే ఉన్న మొక్కలు నాటకుండా వదిలేశారు. ఇప్పుడు ఆమొక్కల్లో చనిపోతున్నాయి. అధికారులు స్పందించి మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

# 10న భారత్ బంద్‌ను విజయవంతం చేయండి



మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మాకిరెడ్డి రామునాయుడు

నర్సీపట్నం : పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా ఈ నెల 10న జరిగే భారత బంద్‌లో భాగంగా నర్సీపట్నంలో జరిగే బంద్‌కు అందరూ సహకరించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు మాకిరెడ్డి రామునాయుడు, సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు డి.సత్తిబాబు పిలుపునిచ్చారు. శనివారం సిపిఎం కార్యాలయంలో విలేకరులతో వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పెట్రో ఉత్పత్తుల ధరలను విపరీతంగా పెంచి సామాన్యులను దోచుకుంటుందన్నారు. అంతర్జాతీయంగా పెట్రో ఉత్పత్తుల ధరలు తగ్గినా దేశంలో పన్నులు పెంచి కేంద్ర ప్రభుత్వం ప్రజలను దోచుకుంటుందన్నారు. పెట్రోల్, డీజిల్ పై ఇంత వరకు కేంద్రం 10లక్షల కోట్లు దోచుకుందని, ఫలితంగా ప్రజలు వాహన యాజమానులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. డాలర్ విలువ పెరగడం వలన రూపాయి విలువ తగ్గడం వలన 2019 నాటికి పెట్రోల్ ధర 100కి పెరుగుతుందని, కావున వాహన యాజమానులు, వ్యాపారులు, హోటల్ యాజమానులు, సామాన్యులు, కార్మికులు అందరూ ఈ బంద్‌ను విజయవంతం చేసి కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు జి.గురుబాబు, సిపిఐ పట్టణ కార్యదర్శి రుత్తలపెదబుజ్జి, పట్టణ సమితి సభ్యులు శ్రీనివాస చౌదరి, సిపిఎం నాయకులు నాయకులు ఎ.రాజు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

# తెదేపాకు ఆటుపోట్లు కొత్తకాదు

ఆరా తీశారు. తెలంగాణలో తెదేపా పట్ల ఆదరణ తగ్గలేదని నేతలు ఈ సందర్భంగా చంద్రబాబుకు తెలిపారు. 20 సీట్లలో 35 శాతం ఓటింగ్ పదిలంగా ఉందని వివరించారు. తెలంగాణలో తెదేపా బలం చెక్కు చెదరలేదని పేర్కొన్నారు. ప్రజల్లో తెరాసపై తీవ్ర వ్యతిరేకత ఉందని చెప్పారు.

ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. 36 ఏళ్ల పార్టీ చరిత్రలో ఎన్నో ఆటుపోట్లు చూశామని అన్నారు. తెలుగు ప్రజల ఆదరాభిమానాలు తెదేపాకు తరగని ఆస్తని పేర్కొన్నారు. కార్యకర్తలే తెదేపా సంపదని వివరించారు. దేశంలోనే తెలుగు రాష్ట్రాలు అగ్రస్థానంలో ఉండాలన్నదే తన ఆకాంక్ష అని వెల్లడించారు.

# యుక్త వయస్సు నుంచే మహిళల ఆరోగ్యంపట్ల శ్రద్ధ

### *గీతం రీసెర్చి ఫోరమ్‌లో డాక్టర్ టి.రాధ*

విశాఖపట్నం : మహిళల జీవితంలో వయస్సు పరంగా వివిధ సందర్భాలలో ఎదురయ్యే ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవాలంటే యుక్త వయస్సు నుంచే తగిన జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ అండ్ రీసెర్చి (జిమ్‌సర్) వైద్యురాలు డాక్టర్ టి.రాధ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం రీసెర్చిఫోరం సమావే:శంలో శనివారం ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రపంచ ఆరోగ్యసంస్థ ప్రమాణాల ప్రకారం 9 ఏళ్ళ వయుస్సు నుంచే బాలికలకు వేక్సిన్ (హెచ్‌పివి) అవసరమని ఆమె తెలిపారు. శారీరక వ్యాయామల లేక పోవడం, పోషకాహర లోపాలు, జీవన శైలి మహిళల ఆరోగ్యం పై ప్రభావం చూపుతున్నాయన్నారు. ప్రపంచంలోని 40శాతం గర్భిణీ స్త్రీలలో రక్తహీనత ఉన్నట్లుగా ప్రపంచ ఆరోగ్య సంస్థ గుర్తించిందని ఆమె తెలిపారు. పెళ్ళికి ముందే అవాంఛనీయ గర్భ ధారణ, బాల్య వివాహలు సహితం వివిధ అనారోగ్యలకు దారితీస్తున్నాయన్నారు.

స్త్రీలలో వచ్చే వివిధ కేన్సిర్‌లు, గర్భాశయ సమస్యలు ఎదుర్కొనాలంటే తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆమె వివరించారు.

కార్యక్రమానికి గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసారావు అధ్యక్షత వహించి డాక్టర్ టి.రాధకు జ్ఞాపికను అందజేశారు.

రీసెర్చి ఫోరమ్ కన్వీనర్ ప్రొఫెసర్ ఎస్.గణపతి పరిశోధకులు తమ పరిశోధనా ఫలితాలను రీసెర్చి ఫోరమ్ ద్వారా వెల్లడించాల్సిందిగా సూచించారు.

# హిందువులంతా ఏకం కావాలి..

### - మనల్ని అడ్డుకునేవారుంటారు, కానీ..
### - ఎవరికీ హానీ చేయమన్న సందేశాన్ని ఇవ్వాలి
### - ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్



చికాగో: ఉత్తమ సమాజం కోసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న హిందూ మతస్తులందరూ ఏకం కావాలని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చీఫ్ మోహన్ భగవత్ పిలుపునిచ్చారు. చికాగోలో జరిగిన రెండవ వరల్డ్ హిందూ కాంగ్రెస్‌లో ఆయన మాట్లాడారు. హిందూ సమాజం సాధించిన ప్రగతిని ఆయన మెచ్చుకున్నారు. హిందూ సమాజంలో అత్యుత్తమ వ్యక్తులు ఉన్నారన్నారు. హిందూ సమాజం ఒక్కటి కావాలని, అప్పుడే సొసైటీ పురోగతి సాధిస్తుందన్నారు. ఒకరికి ఒకరు సహకరించుకోవాలని, టీమ్ వర్క్ చాలా అవసరమని, ఉత్తమ మానవ సమాజం కోసం హిందూ మతస్తులు ముందుకు రావాలన్నారు. మనల్ని అడ్డుకునేవారుంటారు, కానీ ఎవరికీ హానీ చేయమన్న సందేశాన్ని మనం ఇవ్వాలని భగవత్ తెలిపారు.






# శంకర్ ఫౌండేషన్ సేవలు అభినందనీయం

### ఫౌండర్ ట్రస్టీ శంకరరావు జయంతి వేడుకలు



విశాఖపట్నం: శంకర్ ఫౌండేషన్ ట్రస్టీ శంకరరావు 87వ జయంతి వేడుకలు ఇక్కడ ఆసుపత్రి ప్రాంగణంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర దేవాలయాల ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎస్‌డివి రామరాజు (హరి), వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు ముఖ్య అతిధులుగా హాజరై శంకరరావు సేవలను కొనియాడారు. తదుపరి వీరు మాట్లాడుతూ ప్రతీ ఏటా వేలాది మందికి ఉచితంగా కంటి పరీక్షలు నిర్వహించి తదుపరి అవసమైన సేవలందించడం అభినందనీయమన్నారు. 1998 నుంచి నేటి వరకు లక్షలాది మందికి శంకర్ ఫౌండేషన్ ద్వారా సేవలందించడం జరిగిందన్నారు. తొలుత ఆసుపత్రి ట్రస్టీ ఎ. విజయకుమార్, మేనేజింగ్ ట్రస్టీ మణిమాల, ఆసుపత్రి సిబ్బంది శంకరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. అనంతరం ఆయా ప్రాంతాల్లో రోగుకు సహాయ సహకారాలు అందిస్తున్న 200 మందికి ప్రశంసాపత్రాలు, మెమోంటాలు అతిధులు చేతులు మీదుగా అదచేశారు. ఈ సందర్భంగా పలువురికి కంటి పరీక్షలు నిర్వహించి తదుపరి కళ్లద్దాలు పంపిణీచేశారు. ఆసుపత్రి ఏజిఎంలు రమేష్, వేణుగోపాల్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. అతిధులను ట్రస్టీలు ఘనంగా సన్మానించి సత్కరించారు.

# జ్వరాలు విజృంభించకుండా ముందు జాగ్రత్త చర్యలు

- జిల్లా వ్యాప్తంగా మంగళవారం డ్రైడే పాటించాలి - బుధవారం అన్ని విద్యాసంస్థల విద్యార్థులతో అవగాహనా ర్యాలీ
- విస్తృత ప్రచారం, హోర్డింగ్స్, కరపత్రాలు, సర్వయిలెన్స్ ద్వారా ప్రజలను చైతన్యవంతం చేయాలి
- జిల్లా కలెక్టర్ నుండి క్రింది స్థాయి సిబ్బంది వరకు భాగస్వాములు కావాలి - ప్రతి ఇంటిని సందర్శించి అవగాహన పెంపొందించాలి
- ప్రత్యేక పారిశుధ్యానికి 250 మంది నియామకం - 647 మందితో 130 మంది మలేరియా బృందాలు సందర్శన
- ప్రజలందరు అవగాహనతో భాగస్వాములు కావాలి - తగ్గు ముఖం పట్టిన జ్వరాలు
- జ్వరరహిత జిల్లా, నగరంగా విశాఖ
- రాష్ట్ర మానవవనరులశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు



విశాఖపట్నం : జ్వరాలు విజృంభించకుండా అన్ని ముందు జాగ్రత్తలు తీసుకోవాలని రాష్ట్ర మానవవనరులు శాఖమాత్యులు గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. సీజనల్ వ్యాధులపై ఆయన కాన్ఫరెన్స్ హాలులో శనివారం సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా కలెక్టర్, కమిషనర్ స్థాయినుండి క్రింది స్థాయి సిబ్బంది వరకు భాగస్వాములై విధులు నిర్వర్తించడం పట్ల అభినందనలు తెలిపారు. మలేరియా బృందాలు ప్రతి ఇంటిని సందర్శించి సర్వయిలెన్స్ చేపట్టడం ద్వారా జూన్, జూలై , ఆగష్టు మాసాలలో జ్వరాలు తగ్గుముఖం పట్టినట్లు పేర్కొన్నారు. విస్తృత ప్రచారం, హోర్డింగ్స్, కరపత్రాలు, ఎఫ్.యం రేడియో ద్వారా ప్రజలలో అవగాహన, చైతన్యం పెంపొందించాలని ఆదేశించారు. 647 మంది మలేరియావర్కర్లు 130 బృందాలుగా ఏర్పడి ప్రతి రోజు ప్రచార కార్యక్రమం, ఏక్టివ్, పాసివ్ సర్వయిలెన్స్ నిర్వహిస్తున్నట్లు వివరించారు.

వారానికి ఒక రోజు డ్రైడే పాటించడం వలన లార్వాలు ధ్వంసమై దోమలు వ్యాప్తి అరికట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రతి శుక్రవారం డ్రైడే పాటిస్తున్నందున, ప్రస్తుతం మంగళవారం జిల్లా వ్యాప్తంగా డ్రైడే పాటించాలని మంత్రి ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా సీజనల్ వ్యాధులు, జ్వరాలుకు కారణం, నివారణ చర్యలపై విస్తృత ప్రచారం, అవగాహన పెంపొందుతుందని అభిలషించారు.

అదేవిధంగా బుధవారం అన్ని విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులతో ప్రత్యేక ర్యాలీలు నిర్వహించాలని కోరారు.
ప్రజలు కూడా అవగాహనతో మంగళవారం డ్రైడే, బుధవారం ర్యాలీలలో పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు. జిల్లాను, విశాఖనగరాన్ని జ్వరరహిత జిల్లాగా, నగరంగా తీర్చిదిద్దాలని అభిలషించారు.

వ్యాధులు, జ్వరాలు వచ్చిన తరువాత కంటే, రాకుండా అన్ని ముందు జాగ్రత్తచర్యలు చేపట్టాలని హితవు పలికారు.

జిల్లా కలెక్టర్ మరియు జివియంసి ప్రత్యేక అధికారి ప్రవీణ్‌కుమార్, జివియంసి కమిషనర్ హరినారాయణన్‌లు చేపట్టిన వ్యాధి నివారణ కార్యక్రమాలు, సర్వయిలెన్స్‌ల గురించి వివరించారు.

సమావేశంలో అదనపు కమిషనర్లు జి.వి.వి.యస్ మూర్తి, యస్.యస్ వర్మ, టి.సకలారెడ్డి, సి.ఇ.ఓ జిల్లా పరిషత్ డి.వి.రమణమూర్తి, పి.డి డి.ఆర్.డి.ఏ సత్యసాయిశ్రీనివాస్, పి.డి యుసిడి డి.శ్రీనివాసన్, డి.యం.ఓ.హెచ్ తిరుపతిరావు, డి.యం.ఓ వై.మణి, సి.యం.ఓ.హెచ్ డా.ఏ.హేమంత్, జివియంసి సెక్రటరీ సాయిరాం, బయాలజిస్ట్ కె.పైడిరాజు, అందరు యస్.ఇలు, ఇఇలు, జోనల్ కమిషనర్లు, ఏ.యం.ఓ.హెచ్‌లు, ఏపిడిలు తదితరులు పాల్గొన్నారు.

అనంతరం రాష్ట్ర మానవవనరులశాఖామత్యులు పత్రికా సమావేశంలో ప్రసంగించారు.




# వైఎస్సార్‌సీపీలో చేరిన మాజీ సీఎం కుమారుడు



పెందుర్తి : మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి తనయుడు రామ్‌కుమార్ ప్రతిపక్షనేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా శనివారం విశాఖ జిల్లా పెందుర్తి నియోజకవర్గంలో పాదయాత్ర చేస్తున్న వైఎస్ జగన్ కండువా కప్పి రామ్‌కుమార్‌ను, ఆయన అనుచరులను పార్టీలోకి ఆహ్వానించారు.

**ఆ నమ్మకాన్ని జగన్ నిలబెడతారు**
**రామ్ కుమార్**

ప్రజలకు రాజకీయ నాయకులపై ఉండాల్సింది అభిమానం, నమ్మకమని ఇవి దివంగత నేత రాజశేఖర్ రెడ్డి నెలకొల్పారని నేదురుమల్లి రామ్‌కుమార్ అన్నారు. మళ్లీ ప్రజలకు రాజకీయ నాయకులపై నమ్మకం రావాలంటే అది జననేత వైఎస్ జగన్‌తోనే సాధ్యమన్నారు. పార్టీలో చేరిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. గత ఎన్నికల్లో ఉన్న రెండు ఆప్షన్స్‌లో ప్రజలు అనుభవం వైపు మొగ్గు చూపారన్నారు. కానీ ఈ నాలుగున్నరేళ్ల సీఎం చంద్రబాబు పాలనలో అన్ని వర్గాల ప్రజలు మోసపోయారని, ఈ సారి వైఎస్ జగన్‌కు అవకాశమివ్వాలని యోచిస్తున్నారని అభిప్రాయపడ్డారు.

దీంతోనే నేదురుమల్లి వర్గంతో మాట్లాడి పార్టీలో చేరడం జరిగిందన్నారు. జనార్ధన్ రెడ్డి, వైఎస్సార్‌లు చాలా సన్నిహితంగా ఉండేవారని, వారి చాలా దగ్గరి నుంచి చూశానని నాటి రోజులను గుర్తు చేసుకున్నారు.

జనార్ధన్ రెడ్డి తన చివరి ఎన్నికల్లో విశాఖ నుంచే పోటీ చేశారని, లక్ష 75 వేల ఓట్లతో గెలుపొందారని తెలిపారు. నెల రోజుల క్రితమే పార్టీలో చేరాలనుకున్నా.. పాదయాత్ర విశాఖ చేరేవరకు ఎదురుచూశానని పేర్కొన్నారు.

# కాలనీ సమస్యల పరిష్కారానికి చర్యలు



విశాఖపట్నం: ఒకటవ జోన్‌కు చెందిన కాలనీల సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకొంటున్నట్లు జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. క్షేత్ర పర్యటనలో భాగంగా శనివారం ఆయన చంద్రంపాలెం ఎన్.జి.జి.ఓ కాలనీ, మిధిలాపురి కాలనీ, వాంబే కాలనీ, రాజివ్ గృహకల్ప, వై.యస్.ఆర్ కాలనీలను సందర్శించారు. ఈ సందర్భంగా చంద్రంపాలెం ఎన్.జి.జి.ఓ కాలనీ డ్రెయిన్లు, గెడ్డలు, సందర్శించి మురుగు నిల్వ లేకుండా చూడాలని, అందుకు అనుగుణంగా పనులు చేపట్టాలని ఇ.ఇ ఉదయ్‌కుమార్‌ను ఆదేశించారు. అనంతరం మిధిలాపురి వుడా కాలనీ కి ఇరువైపుల గుబురుగా ఎదిగిన చెట్లు, పొదలను క్లియర్ చేసి పరిశుభ్రం చేయాలని పేర్కొన్నారు. అనంతరం వాంబే కాలనీని సందర్శించి పొదలు తొలగించి కాలువలను క్లీన్ చేయాలని ఆదేశించారు. కాలనీవాసులు యుజిడి సమస్యల గురించి స్థానికులు తెలుపగా యుజిడి సమస్య తెలుసుకొని, పరిశీలించి తొలగించవలసినదిగా పేర్కొన్నారు. అనంతరం శివారు ప్రాంతంలోని గెడ్డలు, కాలువలు సక్రమంగా నిర్వహించాలని, బాక్స్ కల్వర్ట్ నిర్మించి, మురుగు నిల్వ లేకుండా చూడాలని ఇ.ఇ రాంమోహన్, మహేష్‌లను ఆదేశించారు. దోభీఘాట్ మరమ్మతు చేయాలని పేర్కొన్నారు.

అదేవిధంగా డ్రెయిన్‌పై నిర్మించిన గృహాన్ని తొలగించాలని ఏసిపి వెంకటేశ్వరరావును ఆదేశించారు.

కాలనీలలో యుజిడి సమస్యల పరిష్కారానికి ప్రధమ ప్రాధాన్యత నివ్వాలని కోరారు. అనంతరం మారిక వలస, కొమ్మాది వై.యస్.ఆర్ నగర్ కాలనీలను పరిశీలించారు.

అన్ని కాలనీలకు చెందిన సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, ప్రతిపాదనలు సమర్పించాలని ఆదేశించారు. పర్యటనలో స్పెషల్ ఆఫీసర్ ఆర్.సోమన్నారాయణ, జోనల్ కమిషనర్ సన్యాసినాయుడు, ఏ.యం.ఓ.హెచ్ డా.యస్.జయరాం, ఇ.ఇలు రాంమ్మోహన్, మహేష్ ఉదయ్‌కుమార్, జోనల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఉపాధి కల్పనావకాశాలపై
# ఎస్డీఐలో సమావేశం



విశాఖ సిటీ: విశాఖ పరిసర ప్రాంతాలలో గల వివిధ విద్యా సంస్థలు, పరిశ్రమలు, డిగ్రీ చదువుతున్న విద్యార్థులతో ఉపాధి కల్పనావకాశాలపై శనివారం కార్యశాలను ఆరిలోవలో వున్న స్కిల్ డెవలప్ మెంట్ ఇన్స్టిట్యూట్‌లో నిర్వహించారు. నేటి యువతలో విషయ పరిజ్ఞానం ఉన్నా భావ, భాష వ్యక్తీకరణలో చాలామంది ఫెయిలవుతున్నారని వక్తలు అభిప్రాయపడ్డారు. నేటి కళాశాలలు కేవలం విద్యనందించడానికే పరిమితం కాకుండా, వివిధ పరిశ్రమల ప్రతినిధులను కూడా తీసుకువచ్చి వుద్యోగంలో సిబ్బంది పాత్రని ముందుగానే పరిచయం చేయాలని వారు సూచించారు. పరిశ్రమలకు నిపుణులైన ఉద్యోగుల అవసరం ఉందని, దానిని అందిపుచ్చుకోవాలనే దృక్పథం యువతలో రావాలని ఆంధ్రా యూనివర్సిటీ ప్లేస్ మెంట్ అధికారి ప్రొఫెసర్ కిషోర్ చెప్పారు.

హెచ్.పీ.సీ.ఎల్‌కు చెందిన మణిబాబు మాట్లాడుతూ పరిశ్రమల్లో ఇంటర్న్ షిప్ కొరకు వచ్చే విద్యార్థులు, కేవలం మొక్కుబడిగా ధృవపత్రం కొరకు కాకుండా, భవిష్యత్తులో తాము చేపట్టబోయే ఉద్యోగాలకు ఒక తొలి అడుగుగా భావించి పని నేర్చుకోవాలని, దానికి విద్యా సంస్థలు కూడా పరిశీలించాలని కోరారు. ఎస్డీఐలో త్వరలో పట్టభద్రుల కోసం నిర్వహించబోతున్న వివిధ కొత్త కోర్సులను ఇన్స్టిట్యూట్ ఇంచార్జ్ సీ.వీ.నరసింహ దాసు వివరించి, దానికి విద్యా సంస్థల, పరిశ్రమల సహకారాన్ని అర్థించారు.

# వాతావరణ విభాగం డిజి గీతం సందర్శన



విశాఖపట్నం : భారత వాతావరణ విభాగం (ఇండియన్ మెటరాలజికల్ డిపార్ట్‌మెంట్) డైరక్టర్ జనరల్ డాక్టర్ కె.జె.రమేష్ గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా గీతం అధ్యక్షుడు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తిని కలిసిన ఆయన అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో విశ్వవిద్యాలయాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు.

సైన్ కోర్సులకు గీతం ఇస్తున్న ప్రాధాన్యతను ఆయన ప్రశంసించారు. డాక్టర్ కె.జె. రమేష్‌ను ఈ సందర్భంగా సన్మా నించిన డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి భారత వాతావరణ విభాగానికి డాక్టర్ కోటేశ్వర రావు తరువాత సమర్థుడైన తెలుగు వ్యక్తి డాక్టర్ కె.జె.రమేష్ రూపంలో లభించారని అభినందించారు.

అధునాతన పరిజ్ఞానంతో దినదినాభివృద్ధి చెందుతున్న భారత వాతావరణ శాఖ డాక్టర్ కె.జె.రమేష్ మార్గ దర్శకంలో కొత్త పుంతలు తొక్కగలదన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. విపత్తులు నుంచి తెలుగు ప్రజలను అప్రమత్తం చేయాలని విజ్ఞప్తి చేశారు.

కార్యక్రమంలో గీతం యుజిసి వ్యవహారాల విభాగం డైరక్టర్ ప్రొఫెసర్ సి.హెచ్.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## భారత్-అమెరికా సంబంధాలపై
## 10న గీతంలో మాజీ రాయిబారి ప్రసంగం

సాగర్‌నగర్ : భారత్-అమెరికా సంబంధాలలో గతం-వర్తమానం-భవిష్యత్తు అనే అంశంపై ఈనెల 10వ తేదీన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో భారత మాజీ రాయబారి అశోక్ సజ్జనార్ ప్రత్యేక ప్రసంగం చేయనున్నారు. భారత ప్రభుత్వ విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ సహకారంతో గీతం స్కూల్ ఆఫ్ ఇంటర్నేషనల్ బిజినెస్ (జిఎస్ఐబి) ఏర్పాటు చేస్తున్న ఈ కార్యక్రమంలో అశోక్ సజ్జనార్ విశిష్ఠ ప్రసంగం చేస్తారని జిఎస్ఐబి డీన్ ప్రొఫెసర్ కె.కె.నారాయణన్ తెలిపారు. కాగా భారత రాయబారిగా ఖజికిస్తాన్,స్వీడన్, లాటినా దేశాలలో పనిచేసిన సజ్జనార్ నేషనల్ ఫౌండేషన్ ఆఫ్ కమ్యూనల్ హార్మోనీ ప్రిన్సిపల్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా సేవలందించారు. భారత ప్రధానిగా మన్మోహన్ సింగ్ వ్యవహరించిన కాలంలో భారత్-అమెరికా దేశాల మధ్య అణు ఒప్పందాలు జరిగిన సమయంలో అశోక్ సజ్జనార్ వాషింగ్‌టన్ దౌత్యకార్యాలయంలో సేవలందించారు.

ఖజకిస్తాన్ దేశ అధ్యక్షుడి నుంచి ప్రెసిడెంట్ గోల్డ్ మెడల్‌ను,లాటినా ప్రభుత్వం నుంచి జాతీయ ఉత్తమ పౌర అవార్డును అందుకున్న అశోక్ సజ్జనార్ అంతర్జాతీయ సంబంధాలపై అపారమైన అనుభవాన్ని సాధించారు. కాగా ఈ నెల 10వ తేదీన గీతంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి పలువురు నగర ప్రముఖులు హజరుకానున్నారు.

విజయభాను

సంపాదకీయం

# అమెరికా బంధం

అమెరికా, భారత్ విదేశాంగ, రక్షణ మంత్రుల మధ్య (టూ ప్లస్ టూ డైలాగ్) చర్చ రెండు దేశాల సంబంధాలను మరింత ముందుకు తీసుకుపోయింది. కానీ అమెరికా విదేశాంగ మంత్రి మైక్ పాంపియో, రక్షణ మంత్రి జిమ్ మాటిస్‌తో పాటు చర్చల ప్రాధాన్యం ద ృష్ట్యా అమెరికా సైనిక దళాల అధిపతి జనరల్ జోసెఫ్ డన్‌ఫోర్డ్ కూడా రావడం విశేషం. విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్, రక్షణ మంత్రి నిర్మలా సీతారామన్ అమెరికా బ ృందంతో చర్చలు జరిపిన చర్చ లు ఫలప్రదం అయినట్టే చెబుతున్నారు. అయితే వీటి పర్యవసానాలు దీర్ఘకాలికమైనవి. అమెరికా బ ృందంలోని ఒక అధికారి చెప్పినట్టు వచ్చే యాభై ఏండ్ల పాటు ప్రభావం చూపేవి. కమ్యూనికేషన్స్ కాంపాటిబిలిటీ అండ్ సెక్యూరిటీ అగ్రిమెంట్ (కామ్‌కాసా) అనే ఒప్పందం రెండు దేశాల సంబంధాలలో మైలు రాయి వంటిది. ఈ ఒప్పందం ప్రకారం అమెరికా రహస్య సాంకేతిక భాషలో ఉన్న కమ్యూనికేషన్స్ పరికరాలను భారత్‌కు సరఫరా చేస్తుంది. అమెరికా యుద్ధ విమానాలలో వీటిని ఉపయోగించు కోవచ్చు. రెండు దేశాల మధ్య రక్షణ పరమైన నాలుగు కీలక ఒప్పందాలలో ఇప్పటి వరకు మూడు కుదిరాయి. మిగతా రెండింటిలో ఒకటి దీనికి తోడు సైనిక సమాచారం భద్రతా ఒప్పందం. మరొకటి సైనిక రవాణా సంబంధమైనది. 2002 నుంచి ఇటువంటి ఒప్పందాలపై చర్చలు సాగుతూనే ఉన్నాయి. అయితే ఈ ఒప్పందాల మూలంగా భారత్ పూర్తిగా అమెరికా వైపు ఒరిగే అవకాశం ఉన్నదా? దాని పరిణామాలు ఎట్లా ఉంటాయనే చర్చ కూడా సాగుతున్నది. గతంలో కీలకమైన యుద్ధ సమయంలో అమెరికా భారత్‌కు సహకరించలేదు. అయినదానికి కానిదానికి భారత్‌పై ఆంక్షలు పెట్టడం, ఒత్తిడి తెచ్చి తనకు ఉపగ్రహంగా మార్చుకోవాలని యత్నించడం అమెరికా ధోరణి. అటువంటి దేశంతో రక్షణ మైత్రి ఎంత వరకు అభిలషణీయమనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి.

ఇంతగా చర్చలు జరిగినప్పటికీ, రష్యా, ఇరాన్ తో సంబంధాల విషయంలో మినహాయింపు ఇస్తున్నట్టు కచ్చితంగా అమెరికా హామీ ఇవ్వడం లేదు. రష్యా నుంచి రక్షణ వ్యవస్థలను సమకూర్చుకోవడంపై, తాము భారత్ వంటి భాగస్వామిని ఇబ్బం ది పెట్టదలుచుకోలేదని అమెరికా మాట మాత్రం గా అన్నది. తమ ఆంక్షల లక్ష్యం రష్యా ను ఇబ్బం ది పెట్టడానికే తప్ప భారత్‌ను కాదని కూడా పేర్కొన్నది. ఈ మాటలు కొంత ఊరట కలిగిస్తున్నాయి. కానీ అడపాదడపా మళ్ళా ఆంక్షలు ఎత్తివేయ లేద నే బెదిరింపులు కూడా వినిపిస్తున్నాయి. ఇరాన్ నుంచి చమురు కొనుగోలు చేయడం, చబహర్ ఓడరేవును అభివ ృద్ధి చేయడంపై అమెరికా దిగివచ్చినట్టు కనిపించడం లేదు. భారత్ వర్ధమాన ఆర్థి క వ్యవస్థ. ఇంధన అవసరాలు భారీగా పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇరాన్ నుంచి చమురు సరఫరా కీలకమైంది. కానీ అమెరికా మాత్రం ఇరాన్‌పై ఆంక్షలను అమలు చేయవలసిదేనని స్పష్టం చేస్తున్నది.అఫ్ఘానిస్థాన్‌తో, మధ్య ఆసియా దేశాలతో వాణిజ్య సంబంధాలకు ఇరాన్‌లోని చబహర్ రేవు ముఖ ద్వారం వంటిది. పాకిస్థాన్ భూభాగం నుంచి రవాణాకు ఇబ్బందులు ఉన్నందున ఇరాన్‌తో సత్సంబంధాలు తప్పనిసరి.

దీనికితోడు ఆసియా- పసిఫిక్ ప్రాంతంలో గస్తీపై భారత్‌పై ఆధారపడదలుచుకున్నది. ఇది భారత్ ప్రాధాన్యం కాదు. ఉత్తర కొరియా, ఇరాన్ దేశాల నుంచి అణ్వస్త్రాలను తొలగించే క్రమం లో భారత్ సహకరించాలనేది అమెరికా కోరిక. కానీ ఇరాన్‌తో ఉన్న సత్సంబంధాల మూలంగా భారత్ ఇది ఇబ్బందికరమే. రష్యా, ఇరాన్ విషయంలో మెతకగా ఉన్నట్టు కనబడుతూనే, అమెరికా క్రమంగా భారత్‌ను తన పరిధిలోకి తెచ్చుకునే ప్రయత్నాలు సాగిస్తున్నట్టు టూ ప్లస్ టూ చర్చల సరళిని బట్టి తెలుస్తున్నది. వాణిజ్య లోటు కూడా టూ ప్లస్ టూ చర్చలలో ప్రాధాన్యం పొందింది. వాణిజ్య లోటును పూడ్చడానికి వచ్చే మూడేండ్లలో పది బిలియన్ డాలర్ల కొనుగోళ్లు చేయాలని అమెరికా ఒత్తిడి తెస్తున్నది. యుద్ధ విమానాల కొనుగోలుకు భారత్ అంగీకరించిన తరువాత కూడా ఈ లోటు పూడ్చలేదనేది అమెరికా అభిప్రాయం. ఇప్పటికే చైనా, కెనెడా వంటి ఇతర దేశాలతోపాలు భారత్‌పై వాణిజ్య ఆంక్షలను విధించింది. అయితే డబ్ల్యూటీవో నిబంధనల పరిధిలో వ్యవహరించాలని భారత్ అంటున్నది. ప్రపంచీకరణ నేపథ్యంలో భారత్ వంటి వర్ధమాన దేశాలు తమ ప్రయోజనాలకు విరుద్ధంగా ఉన్నప్పటికీ అనేక చర్చ అనంతరం డబ్ల్యూటీవోలో చేరడానికి అం గీకరించాయి.

కానీ తమ ప్రయోజనాలకు అనుకూలంగా ఉన్న నిబంధనలను మాత్రమే అంగీకరిస్తామని అమెరికా ఇప్పుడు వాదించడం సబబు కాదు. అమెరికా మాత్రమే కాదు, అన్ని దేశాలు వాణిజ్య రక్షిత విధానాల వైపు మళ్ళితే, ఇక డబ్ల్యూటీవో ఉన్నది ఎందుకు? అమెరికా వాణిజ్య నిబంధనలను సమగ్ర ద ృక్పథంతో చూడాలె. ఏది ఏమైనా టూ ప్లస్ టూ చర్చల పేరిట అమెరికా నుంచి అత్యున్నత స్థాయి బ ృందం వచ్చి తీవ్రస్థాయిలో చర్చలు జరిపింది. ఇక ముం దు కూడా తీవ్ర స్థాయి ఒత్తిడులు అమెరికా నుంచి ఉంటాయి. వీటిని తట్టుకొని మన ప్రయోజనాలను కాపాడుకునే సంస్క ృతిని విదేశాంగ, రక్షణ, వాణిజ్య రంగాల యంత్రాంగం అలవరచుకోవాలనే సూచనలు రావడం గమనార్హం.

## విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

39 వ వార్డు పారిశుద్య పనులపై అసహనం వ్యక్తం చేసిన జీవీఎంసీ జోన్ -4 కమిషనర్ ఎస్.రమణమూర్తి

రహదారిని ఆక్రమించి వ్యాపారాలు నివహిస్తున్న వారికి అపరాద రుసుం విధించాలని ఆదేశం



కంచరపాలెం : విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని జీవీఎంసీ జోన్ -4 కమిషనర్ ఎస్ .రమణమూర్తి స్పష్టం చేశారు .ఈమేరకు జీవీఎంసీ 39 వ వార్డు పరిధి పలుప్రాంతాల్లో శనివారం ఉదయం పర్యటించిన ఆయన కాలువల్లో పేరుకుపోయిన వ్యర్థాలను గుర్తించిన ఆయన శానేటరీ ఇనస్పెక్టర్ తీరుపై అసహనం వ్యక్తం చేసారు . ఎప్పటి కప్పుడు కాలువల్లో , సమీప ప్రాంతల్లో పేరుకు పోయిన వ్యర్థాలను తొలిగించాలని లేని పక్షంలో శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు . నిత్యం వార్డు పై దృష్టి సారించాలని సూచించారు . రహదారి సమీపంలో వ్యాపారాలు సాగిస్తున్న వారు స్వచ్ఛంధంగా డెస్ట్ బిన్ ఏర్పాటు చేసుకోవాలని అదేవిదంగా పాలిథిన్ కవర్లు వినియోగిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

## బొర్రా రైల్యేస్టేషన్ ప్లాట్ ఫామ్‌లో మోటార్ ఫీల్డ్‌కి అనుమతి ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా



అనంతగిరి : బొర్రా రైల్యేస్టేషన్ ప్లాట్ ఫామ్ లో మోటార్ ఫీల్డ్ వారికి అనుమతి ఇవ్వాలని కోరుతూ సిఐటియు అద్వార్వం లో ధర్నా కార్యక్రమం చేశారు.ఈ సంథర్బంగ సీఐటియు జిల్లా అధ్యక్షులు వి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ గత ముప్పై సంవత్సరాలుగా ఇక్కడి గిరిజనులు ,స్థానికులు మోటార్ ఫీల్డ్ వృత్తిని నమ్ముకుని సుమారుగా మూడువందల కుటుంబాలు పైనే జీవనం కొనసాగిస్తున్నారు అయితే ఈ మధ్యకాలంలో రైల్యే ఆర్ పి ఎఫ్ సిఐ మోటారు కార్మికులను ప్లాట్ ఫామ్ వైపు రాకూడదని షరతులు పెట్టి దానినే నమ్ముకొని బ్రతుకుతున్న మోటారు కార్మికులకు పొట్టకొడుతున్నాడని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అలాగే ప్లాట్ ఫామ్ పై అడుగుపెట్టాలంటే లక్ష రూపాయలు కట్టవలిసేందేనని డిమాండ్ సదరు రైల్యే సిఐ ఆర్ పి ఎఫ్ దీంమాండ్ చేస్తున్నారని వారు అన్నారు ఆర్ పి ఎఫ్ పెట్టిన షరతులను తొలగించి ప్లాట్ ఫామ్ లో మోటార్ ఫీల్డ్ వారికి అనుమతి కల్ప్యించాలని దీంమాండ్ చేశారు. వై ఎస్ఆఆ ర్‌సిపి నాయకులు కుంబా రవిబాబు సంఘీభావం తెలిపారు అలాగే మోసియా,కొండలరావు దేవన్న సీపీఎం నాయకులు మద్దతును ప్రకటించారు.మోటార్ యూనియన్ నాయకులు కార్మికులు పాల్గొన్నారు

## 10రోజుల పాటు విస్తృత సేవా కార్యక్రమాలు

### ట్రస్టు సభ్యులు వెంకట సాయికుమార్



విశాఖపట్నం: షిర్డీలో ఈనెల 20 నుంచి 30వతేదీ వరకు సాయి శతాబ్ది ఆరాధన ఉత్సవాలు ఘనంగా నిర్వహించ నున్నట్లు సాయిధనశ్రీ ట్రస్టు (షిర్డీ) సభ్యులు, బౌద్ధనగర్ సాయి సన్నిధానంకు చెందిన వెంకట సాయి కుమార్‌శర్మ తెలిపారు. శనివారం సీతమ్మధార విజెఎఫ్ వినోద వేదికలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆరాధ నోత్సవాలకు సంబంధించిన గోడ పత్రికను పలువురుతో కలిసి ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వెంకట సాయికుమార్ మాట్లాడుతూ విశాఖకు చెందిన సాయి ధనశ్రీ ట్రస్టు ఆధ్వర్యంలో షిర్డీకు వచ్చే భక్తులకు ఆధ్యాత్మి సేవాభావంతో పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. షిర్డీలో సిల్వర్‌ఓక్ గ్రివ్యూ వసతి గృహం వద్ద ఉచిత ప్రసాద వితరణ, అన్న ప్రసాదంతో పాటు ఇతర సేవలు భక్తులకు అందజేయనున్నట్లు వివరించారు. ఆదివారం ఈ సందర్భంగా నగరంలో సాయి భిక్షాటన కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. షిర్టీలో తమ ట్రస్టు ద్వారా చేపడుతున్న ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైజాగ్ జర్నలిస్టుల ఫోరం అధ్యక్షులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ తిరుమల తరహాలోనే షిర్టీలో కూడా విశాఖకు చెందిన సాయిధనశ్రీ ట్రస్టు ఆధ్వర్యంలో నామమాత్రపు ధరలకే వసతి కల్పించడంతో పాటు ముఖ్య పర్వదినాల్లో పలు సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయ మన్నారు.

ఈ సమావేశంలో సాయి మహరాజ్‌స్వామి, ట్రస్టు ఫౌండర్ జామి ధన శ్రీనివాస్, విజెఎఫ్ కార్యదర్శి ఎస్.దుర్గారావు, ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపిన సీతారాం



అనకాపల్లి : తుమ్మపాల వివి రమణ సుగర్ ఫ్యాక్టరీ క్రషింగ్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిధులు మంజూరు చేయడం పట్ల, జనసేన పార్టీ నాయకుడు కొణతాల సీతారాం కృతజ్ఞతలు తెలిపారు. ఈ మేరకు జనసేన నాయకులు విజయవాడ దర్నాచౌక్‌లో గత 10 రోజులుగా, సుగర్ ఫ్యాక్టరీ ఆదు నీకరణ కార్మికుల బకాయిలకోసం గత పది రోజులుగా, చేస్తున్న నిరాహారదీక్షకు స్పందించిన, ప్రభుత్వం 30కోట్ల59లక్షల 83 వేల రూపాయలు విడుదల చేస్తూ శుక్రవారం జివో జారీ చేయడం పట్ల ఆ పార్టీ నాయకుడు నెహ్రుచౌక్ జంక్షన్‌లో బాణా టాపాకాయలు కాల్చి హర్షం వ్యక్తం చేసారు. ఈమేరకు ప్రభుత్వం విడుదల చేసిన జివోను సీతారాం ఈసందర్భంగా కొణతాల సీతారాం మాట్లాడుతూ జనసేన పార్టీ నాయకులు పవన్ కళ్యాణ్ సుగర్ ఫ్యాక్టరీ విషయమై ప్రభుత్వం స్పందించకుంటే, ఆరు వారాల్లో దర్నాకు దిగుతామని, హెచ్చరికతో దిగి వచ్చిన ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం హర్షనీయమన్నారు. అలాగే, ఫ్యాక్టరీ ఆదునీకరణకు కూడా మరో 30 కోట్ల రూపాయలు మంజూరు చేయాలని, ముఖ్యమంత్రిని కోరడం జరిగిందన్నారు. ఇది ముమ్మాటికి జనసేన విజయమేనని, అనకాపల్లి కార్యకర్తల మిత్రబృందం సాదించిన విజయమన్నారు. జనసేన ఎల్లప్పుడూ రైతులు, కార్మికుల పక్షానే పోరాడుతుందన్నారు. అనకాపల్లి అఖిలపక్ష పార్టీల నాయకులు సుగర్ ఫ్యాక్టరీ నిధులు సమీకరణ కోసం, కూడా ఎంతో కృషి చేసారని, వారికి కూడా సీతారం కృతజ్ఞతలు తెలిపారు. దీంతో 42 నెలలుగా కార్మికులు అనేక విధాలుగా వేతనాలు ప్రభుత్వం మంజూరు చేయాలని, చేస్తున్న ధర్నాకు నాయకులు చేయూతనివ్వడం ప్రభుత్వ కూడా, స్పందించి సుగర్ ఫ్యాక్టరీ క్రషింగ్, కార్మికుల జీతాలకు నిధులు మంజూరు చేయడం హర్షనీయమని కార్మికులు సంతోషం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో జనసేన కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## పోలీస్‌స్టేషన్ ను సందర్శించిన నగర జాయింట్ కమిషనర్



భీమునిపట్నం : స్థానిక పోలీస్ స్టేషన్ ను విశాఖనగర జాయింట్ కమీషనర్ డి.నాగేంద్ర కుమార్ సందర్శించారు. తగరపువలస భీమిలి లో వున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అలాగే తగరపువలస భీమిలి మెయిన్ రోడ్ లలో రోడ్ ల మీద వున్న షాపులు వలన ట్రాఫిక్ సమస్యలు ఎదురవుతున్నాయని వాటిని వెంటనే లోపకి తరలించాలని సి.ఐ బాల సూర్యారావుకు ఆదేశాలు జారీ జేసారు.

అలాగే రోడ్ ల మీద పశువులు వుండడం వల్ల ప్రమాదాలు తరుచు జరుగు చున్నాయని వాటి గురించి కూడా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమం లో ఏ.సి.పి నాగేశ్వరరావు,ట్రాఫిక్ ఏ.సిపి కృష్ణ వర్మ. డి .సి.పి. ఫకీరప్ప, జిల్లా పశుగణాబివృద్ధి సంస్థ చైర్మన్ గాడు వెంకటప్పుడు తదితరులు పాల్గొన్నారు.

## అసాధ్యాన్ని సుసాధ్యంచేసిన గణబాబు

*ఎన్ఏడి నుండి సింహాచలం పెట్రోల్ బంకు వరకు బైపాస్ రోడ్డుకు మోక్షం*

*ప్రజల కష్టాలను రక్షణ దళ అధికారుకు వివరించి అనుమతులు మంజూరుచేయించిన ఎమ్మెల్యే*

*గణబాబుకు అభినందనలు తెలియజేసిన జిల్లా కలెక్టర్, జీవిఎంసీ కమిషనర్*



విశాఖపట్నం : దశాబ్దాల నాటి కల నెరవేరింది. ఎన్ఏడి కొత్తరోడ్డు నుండి సింహాచలం రహదారి పెట్రోల్‌బంకు వరకు బైపాస్ రోడ్డుకు మోక్షం లభించింది. వాహన చోదకులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించారు పట్టువదలని నాయకునిగా గుర్తింపు పొందిన పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యుడు గణబాబు. ఎందరో పాలకులు ప్రసంగాలతోనే సరిపెట్టారు, ఎన్ఎస్‌టిఎల్ వారు అనుమతి ఇవ్వటం లేదని చెబుతూ సమస్యను గాలికి వదిలేశారు. అయితే గణబాబు ఈ సమస్యను పరిష్కరించడంతో ప్రజలు, వాహన చోదకులు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. నగర వాసులకు గణపతి పూజకు గణబాబు ఇచ్చిన కానుకగా పలువురు అభినందనలు తెలియజేస్తున్నారు.

ఎన్ఏడి కొత్త రోడ్డు జంక్షన్ అనగానే వాహన చోదకులు, బస్సు ప్రయాణీకు హడలిపోతున్న సమయంలో ఎన్ఏడి పైవంతెన మంజూరుచేయించి ప్రజలు కష్టాలు తీర్చే దిశగా అడగులు వేశారు. బైపాస్ రోడ్డుకు ప్రతిపాదనలు సిద్ధంచేసి దశాబ్దాలు దాటిన ఈ మార్గానికి మోక్షం లభించలేదు. అయితే ప్రజల కష్టాలను తన కష్టంగా భావించే ఎమ్మెల్యే గణబాబు రక్షణ దళ అధికారులతో నిరంతరం చర్చించి ప్రజల కష్టాలను వారికి వివరించి అనుమతులు తీసుకురావడంతో ట్రాఫిక్ కష్టాలు చాలా వరకు తీరుతాయని నగర ప్రజలు ఆనందం వ్యక్తంచేస్తున్నారు. ఈ ఘనత సాధించిన ఎమ్మెల్యే గణబాబును జిల్లా కలెక్టర్ ప్రవీణ్‌కుమార్, జీవిఎంసీ కమిషనర్ హరినారాయణ అభినందించారు.

## భారత్ బంద్‌ను విజయవంతం చేయాలి

అనకాపల్లి ... పెరిగిన డీజిల్, పెట్రోల్ ధరలకు నిరసనగా ఆలిండియా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు రాహుల్ గాంధి ఇచ్చిన పిలుపుమేరకు 10వ తేదీన జరిగే, భారత బంద్‌ను జయప్రదం చేయాలని, అనకాపల్లి యువజన కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ నాయకులు విజ్ఞప్తి చేసారు. శనివారం ఒక ప్రకటన విడుదల చేస్తూ కోరిబిల్లి పరి, గెంజి సత్యారావు, తదితరులు ధరలకు నిరసనగా జరిగే ఆందోళనలో ప్రతీ ఒక్కరూ భాగస్వామ్యులై తమ నిరసనలు తెలియజేయాలన్నారు. ఈ ఆందోళనకు భారతీయ జనతాపార్టీకి కనువిప్పు కలిగేలా, సహకరించాలన్నారు. వ్యాపార సంస్థలు స్వచ్ఛందంగా బంద్‌కు సంఘీభావం తెలియజేయాలని కోరారు.

## నేడు "షాతత్వము గ్రంధానికి స్వర్ణోత్సవ వేడుకలు"

పిఠాపురం : శ్రీ విశ్వ విజ్ఞాన విద్యా ఆధ్యాత్మిక పీఠం నూతన ఆశ్రమ ప్రాంగణంలో సప్తమ పీఠాధిపతి అవతారి శ్రీహుస్సేన్‌షా సద్గురువర్యుల 113వ జన్మదినోత్సవం సంధర్భంగా ఆదివారం సభ షాతత్వము గ్రంధానికి స్వర్ణోత్సవ వేడుకలు పీఠాధిపతి డా॥ ఉమర్‌ఆలీషా స్వామి అధ్యక్షతన నిర్వహించబతుందని మీడియా కన్వీనర్ పేరూరి సూరిబాబు తెలిపారు. దశాబ్దాల తరబడి పీఠానికి సేవలందిస్తోన్న సభ్యులను పీఠాధిపతి డా॥ ఉమర్‌ఆలీషా సన్మానిస్తారు. పీఠానికి, ట్రస్ట్‌కు సేవలందిస్తోన్న యువతీయువకులను కూడా పీఠాధిపతి డా॥ ఉమర్‌ఆలీషా స్వామి అభినంధిస్తారని తెలిపారు. సప్తమ పీఠాధిపతి అవతారి శ్రీ హుస్సేన్‌షా సద్గురువర్యులచే రచింపబడిన "షాతత్వము" అనే గ్రంధాన్ని ముద్రించి 50 సం॥లు అయిన సందర్భంగా పీఠంలో స్వర్ణోత్సవ వేడుకలు నిర్వహించతున్నాయని, ఈ సభకు సుమారు 9వేల మంది సభ్యులు హజరౌతారని అన్నారు. సభకు విచ్చేసిన భక్తులందరికి ఉచితభోజన సౌకర్యం కల్పించబతుంనది, ఈ సభకు ప్రతిఒక్కరూ ఆహ్వానితులేనని తెలిపారు.



**కెఎన్ఆర్ ఛారిటబుల్ ట్రస్టు ఛైర్మన్ డాక్టర్ కందుల నాగరాజు అల్లిపురంలో తమ నివాసం వద్ద శనివారం ఆరిలోవకు చెందిన నవ వధువు బి.అనూరాధకు బంగారు మంగళసూత్రం, చీరను అందజేశారు. ఈ కార్యక్రమంలో వధువు తల్లిదండ్రులు బి.రాజు, వరలక్ష్మి, ట్రస్టు ప్రతినిధులు పాల్గొన్నారు.**

## పూర్వ విద్యార్థుల కలయిక



భీమునిపట్నం : స్థానిక సెయింట్ అన్స్ హై స్కూల్ లో సుమారు 26 ఏళ్ళ క్రిందట 1991-92 లో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థుల సమ్మేళనం స్థానిక సెయింట్ అన్స్ హై స్కూల్ ఆవరణలో శనివారం జరిగింది. సుమారు 50 మంది పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. ఆహ్వాన కమిటీ ప్రతినిదులు , బి.పార్వతీ ధనలక్ష్మి, ఎం.లావణ్య,సుజాత, రాణి నిర్మల, మాదవీ లత ల ఆలోచనే ఈ కలయిక కు మూలకారణం అయింది. గత ఏడాదిగా చేస్తున్న కృషి యే శనివారం కలుసుకున్నామని , అయితే ఈ కలయిక కార్యక్రమంలో తాము విడిపోయినప్పటి నుండి నేటి వరకూ జరిగిన సంతోషాలు, దుంఖం, చిలిపి చేష్టలు ఈ కార్యక్రమంలో పంచుకున్నారు. ఉదయం 10 గంటలనుంచే ఒకొక్కరిగా పాల్గొనగా వారి పాతరోజులు గుర్తుకు వచ్చి ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు.

ముందుగా తమకు విద్యాబుద్ధులు నేర్పించిన విశ్రాంత ఉపాధ్యాయునిలు సిస్టర్ ఫిలోమినా, సిస్టర్ అన్ థెరీసా,సిస్టర్ దీప,సిస్టర్, సాంధ్ర,సిస్టర్, ఎలిజబెత్,సిస్టర్ రెజిస్, రాజ్యలక్ష్మి, కుసుమ,ఎలిమెంటరీ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయని సిస్టర్ జెస్సీ లను ఘణంగా సత్కరించారు. ఈ సందర్భంగా సిస్టర్ ఫిలోమినా మాట్లాడుతూ ఈ కలయిక నాకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, ఎంతో పెద్దవారయి తమపిల్లలని ఉన్నతంగా చదివించుకుని తీరిక లేని సమయంలో ఈవిధంగా ఆత్మీయంగా కలుసుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. పూర్వ విద్యార్థులు ఆలోచనే ఈ కలయిక కు మూలకారణం అయింది. అంతే కాకుండా ఈ కార్యక్రమం కు బిలాయి, హైదరాబాద్,విజయవాడ అనకాపల్లి,విశాఖపట్నం,నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందరూ కలిసి నందుకు ఆనాటి ఉపాధ్యాయులకు, పూర్వవిద్యార్థుల ఆహ్వానకమిటీ కృతజ్ఞతలు తెలిపారు.





# అయ్యన్న విమర్శించే స్థాయి గణేష్‌కు లేదు



. మాట్లాడుతున్న మార్కెట్ కమిటీ ఛైర్మన్

గొలుగొండ : అయ్యన్నను విమర్శించే స్థాయి గణేష్‌కు లేదని, నీ స్థాయికి నేను చాలు అని మార్కెట్ కమిటీ ఛైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు అన్నారు. నీకు రాజకీయ భిక్ష పెట్టింది అయ్యన్నపాత్రుడు అన్నారు. తాండవ ప్రాజెక్టు ఛైర్మన్ లాంటి పదవి నీకు ఇచ్చారని, అలాంటి అయన మీద విమర్శలు సమంజసం కాదని చెప్పారు. జగన్మోహన్ రెడ్డిని విమర్శించే స్థాయి అయ్యన్నపాత్రుడు లేదంటున్నారు. అయ్యన్న విమర్శించే స్థాయి నీకు ఉందా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ తారక వేణుగోపాల్, ఎంపిపి సుర్ల లక్ష్మీనారాయణ, తాజా మాజీ సర్పంచ్ రాము పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా కల్వర్టు



అనంతగిరి : కొనాపురం పంచాయతీ చప్పాడి గ్రామ సమీపం లోని కల్వర్టు శిథిలమైంది.దీంతో ఈ రహదారిలో రాక పోకలు సాగించేందుకు వాహన చోదకులు ,పాధచారులు అవస్థలు పడుతున్నారు.కల్వర్టు ఏ క్షణంలో కూలిపోతుందోనని వారు భయాందోళనలు చెందుతున్నారు.సంబంధిత అధికారులు స్పందించి ప్రమాదకరంగా ఉన్న కాల్వర్టుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని గిరిజనులు కోరుతున్నారు.

# ప్రతి ఆడపిల్ల ప్రణాళికాబద్ధంగా చదివి నిర్ధిష్టమైన లక్ష్యాన్ని సాధించాలి

**రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు**



విశాఖపట్నం: ప్రతి ఆడపిల్ల ప్రణాళికాబద్ధంగా చదివి నిర్ధిష్టమైన లక్ష్యాన్ని సాధించాలని రాష్ట్ర మానవ వనరుల శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. శనివారం సాయంత్రం ఉడా బాలల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన రాష్ట్రవ్యాప్త కస్తూర్భాగాంధీ బాలికల విద్యాలయాలలో జూనియర్ కళాశాల భవనాలకు ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని దానాలలో విద్యాదానం గొప్పఅని, లోటు బడ్జెట్ ఉన్నప్పటికి రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తూ 15శాతం అదనంగా 25వేల కోట్లకు పైగా నిధులను మంజూరు చేసిందన్నారు.

జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ లాలం భవాని మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఆడపిల్లలు చదువుకోవడానికి దూరప్రాంతాలకు వెళ్లకుండా ఆయా మండలాలలోనే చదువుకొనే విధంగా కస్తూరిభా పాఠశాలలను ఏర్పాటు చేయడం, పదవతరగతిలో ఆగకుండా ఇంటర్మీడియట్ తరగతులను ప్రారంభించడం ఎంతో సంతోషం చదగిన విషయమన్నారు. పెందుర్తి శాసనసభ్యులు బండారు సత్యనారాయణమూర్తి మాట్లాడుతూ తన నియోజకవర్గ పరిధిలో మూడు కేజీబివి పాఠశాలలు ఉన్నందుకు గర్విస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యురాలు వంగలపూడి అనిత, డిఇఓ లింగేశ్వరరెడ్డి, శ్రీనివాసరావు, సీతారామారావు, శ్రీకాకుళం, విజయ నగరం, విశాఖపట్నం జిల్లా పిఓలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పెదగొల్లలపాలెంలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ఎస్.రాజు

సబ్బవరం: మండలంలోని పెదగొల్లలపాలెం గ్రామంలో కల్వరి బాపిస్టు చర్చి ఆవరణలో శనివారం కల్వరి బాప్టిస్టు చర్చి ట్రస్టు విశాఖపట్నం ఆధ్వర్యంలో 74వ ఉచిత వైద్య శిబిరము ఉదయం 10 గంటల నుండి 4 గంటల వరకు నిర్వహించారు. ఈ శిబిరాన్ని చర్చి పాస్టర్ ఎస్.రాజు, ఎం.జాన్, సుభోదిన్, కె.శామ్యూల్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరాన్ని మెడికల్ క్యాంప్ కన్వీనర్ ఎస్.రాజు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సుమారు 300మందికి ఉచితంగా వైద్యసేవలు, బిపి, షుగర్, జనరల్ టెస్టులు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్స్ ప్రజ్ఞ, వై.సుహాసిని, ఎస్.ఆనంద్‌కుమార్, సూర్యకుమారి, ఆర్.విల్సన్, ఎన్.కృపాసేత్, ఎస్.ఆకాంక్ష తదితరులు పాల్గొన్నారు.

# అప్పన్నను దర్శించుకున్న పార్లమెంట్ అధికారిక భాష కమిటీ సభ్యులు



సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీ నరసింహస్వామి వారిని శనివారం పార్లమెంట్ అధికారిక భాష కమిటీ సభ్యులు దర్శించుకున్నారు ముందుగా కమిటీ సభ్యులు కు ఆలయ ప్రధానార్చకులు ఇతర అర్చకలు ఆలయ అధికారులు మేలతాళములతో స్వాగతం పలుకగా అంతరాలయంలో ప్రత్యేక అర్చనలు జరపగా అనంతరం కప్పస్తంభ ఆలింగనంచేసుకోగా బేడామండపంలో వైదికులు అశీర్వచనం పలుకగా ఆలయ అధికారులు సభ్యులకు ఆలయసంప్రదాయం ప్రకారం అప్పన్న చిత్రపటం ప్రసాదం అందజేశారు అప్పన్నను దర్శించుకున్న వారిలో కమిటీ ఛైర్మన్ ,ఎం పి ,డా సత్యన్నారాయణ జట్టియ .ఎం పి ప్రసన్నకుమార్ పస్తని ,ఎంపి డా సునీల్ బలిరాం గైక్వాడ్ ,ఎంపి లక్ష్మీనారాయణ యాదవ్ దర్శించుకున్నారు.

# ఈనెల 10న భారత్‌బంద్‌ను జయప్రదం చేయాలి



అచ్యుతాపురం: పెరిగిన పెట్రోల్, డీజిల్ ధరకు నిరసనగా ఈనెల 10న జరిగే భారత్‌బంద్‌ను అన్ని వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు సహకరించాలని యలమంచిలి నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌ఛార్జి కూండ్రపు అప్పారావు అన్నారు. శనివారం మండల కేంద్రమైన అచ్యుతాపురంలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ అంతర్జాతీయ మార్కెట్‌లో బారెల్ ధరలు తక్కువగా ఉన్న మన దేశంలో పెట్రోల్, డీజిల్ ధఅలు తగ్గకపోవడం బాధకరమన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు పెరగడం వలన నిత్యావసర సరుకుల ధరలు పెరగడంతో సామాన్య పేద ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

ఈ సమావేశంలో డీసీపీ కార్యదర్శి కండిపల్లి శ్రీనువాసరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు తనకాల అనంతరావు, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మడకచిన్న, టి.వెంకటరావు, రవి, రామ సత్యం, కె.చిన్నారావుత తదితరులు పాల్గొన్నారు.

# దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో వనం-మనం కార్యక్రమం



సబ్బవరం: దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయంలో శనివారం 'వనం మనం' కార్య క్రమంలో భాగంగా చెట్లు నాటే కార్యక్రమంను విశ్వ విద్యాలయ ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జరిగింది.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ ఉపకులపతి వి.కేశవరావు మొదటి మొక్కను నాటి కార్యక్రమంను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వనం -మనం కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను అభినందిస్తూ విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమంను తమ బాధ్యతగా భావించి మొక్కలను నాటాలని, తద్వారా భవిష్యత్తుకు బాటను నిర్మించు కోవచ్చునని తెలియ జేస్తూ, చెట్లు లేనిదే మానవ జీవనం కష్టతరమని, విద్యార్థులు ఒక్కొక్క మొక్కను దత్తతగా తీసుకుని పెంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సుమారు 80మంది విద్యార్థులు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ దయానంద మూర్తి, ఎన్ఎస్ఎస్విభాగం కో ఆర్డినేటర్ డా.విశ్వచంద్ర, చీఫ్ వార్డెన్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

# మట్టి గణపతే మహా గణపతి

- పర్యావరణహిత గణపతినే పూజిద్దాం - స్వాతి కృష్ణారెడ్డి



విశాఖపట్నం: పర్యావరణానికి హానికరం కాని మట్టి గణపతి పూజిస్తేనే సకల జీవరాశికి మేలు చేసినవారమవుతామని స్వాతి ప్రమోటర్స్ ఛైర్మన్, తెలుగుదేశం పార్టీ నాయకులు స్వాతి కృష్ణారెడ్డి పేర్కొన్నారు. శనివారం మురళీనగర్ కప్పరాడ వైభవ్ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో భక్తులకు మట్టి వినాయక ప్రతిమలను, పూజా విధాన పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రసాయనాలతో కూడిన వినాయక ప్రతములను పూజించి నిమ జ్జనం చేయడం వలన సకల జీవరాశికి హానికర మవుతుందని, పర్యావరణం కూడా కలుషితం అవుతుందని ఆయన భావించారు. కావున గత కొన్ని సంవత్సరాలుగా వేలాదిగా మట్టివినాయక ప్రతిమలను స్వయంగా తయారుచేయించి నగరమంతా ఉచితంగా పంపిణీ చేపట్టామన్నారు. మా ఈ కృషికి నగరవాసుల నుండి స్పందన రావడం మాకు, మా సంస్థకు ఆనందించదగ్గ విషయమన్నారు. ఎంవీపీకాలనీ, ఆదర్శనగర్ బాబా దేవాలయంలో కూడా మట్టి వినాయక ప్రతిమలను భక్తులకు ఉచితంగా పంపిణీ చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గన్ని వీరన్న చౌదరి, సంస్థ డిజిఎంఎస్, పూర్ణిమ, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ హెచ్చరికతోనే తుమ్మపాల సుగర్‌కు నిధుల కేటాయింపు

- 49 నెలల నుండి కార్మికులకు జీతాలు లేవు - 9 మండలాలలో చెరకు రైతులకు నష్టం

- కర్మాగారం కోట్ల ఆస్తులపై పెద్దల కన్ను పడింది- జనసేన ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌ఛార్జి శివశంకర్



విశాఖ సిటీ : జనసేన అధినేత పవన్ కల్యాణ్ హెచ్చరికలతోనే తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీకి నిధులు కేటాయించిందని జనసేన ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్‌ఛార్జి శివశంకర్ తెలియజేశారు. శనివారం సీతమ్మధార బృందా వన్ గార్డెన్స్ సమీపంలో ఉన్న నగర పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో శివశంకర్ మాట్లాడుతూ వి.వి. రమణ చక్కెర కర్మాగారం (తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీ) అన్యాయంగా మూసివేతపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ దృష్టికి రావడంతో జూలై 3వ తేదీన విశాఖ రూరల్‌లో పోరాట యాత్రలో భాగంగా పవన్ కల్యాణ్ తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీని సందర్శించారన్నారు. కార్మికులకు జరుగుతున్న అన్యాయం, రైతులు పడుతున్న కష్టాలు, కోట్ల రూపాయల విలువైన ఫ్యాక్టరీ భూములపై పెద్దల కన్ను పడడాన్ని గమనించిన పవన్ కల్యాణ్ ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు. గడువు సమయంలో కార్మికులకు చెల్లించవలసిన 49 నెలల జీత భత్యాలను చెల్లిస్తూ చెరుకు రైతులకు అన్యాయం జరగకుండా చూడాలని ప్రభుత్వ పెద్దలకు పవన్ కల్యాణ్ అల్టిమేటమ్ జారీ చేశారు. లేనియెడల రైతులు, కార్మికులతో కలిసి పోరాటం చేస్తామని పవన్ ధ్వజమెత్తడంతో వెంటనే ప్రభుత్వ పెద్దలు ఫ్యాక్టరీ అభివృద్ధికి నిధులు కేటాయించారని తెలియజేశారు. 9 మండలాలలలో రైతులు ముఖ్య అధారమైన చెరకు పంటలను నమ్ముకొని బతుకుతున్నారని, ఫ్యాక్టరీ మూతపడడంతో వీరంతా చేసేది లేక వలసలకు సిద్ధమౌతున్నారని ఆయన అన్నారు. ఫ్యాక్టరీ కార్మికులతో మాట్లాడిన పవన్ కల్యాణ్ వారి బాధలకు చలించి ఒక ట్రస్ట్ ప్రారంభించి తన సొంత నిధులను 2 లక్షల రూపాయలు కార్మికులకు అందజేశారని ఆయన తెలియజేశారు. ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు ఫ్యాక్టరీ పునఃప్రారంభించి ప్రభుత్వం జారీ చేసిన జీవోను వెంటనే అమలు చేసి సంపూర్ణ నిధులను కేటాయించి ఫ్యాక్టరీకి పూర్వ వైభవాన్ని తిసుకురావాలని జనసేన తరపున కోరుతున్నట్లు ఆయన తెలియజేశారు. కార్మికుల జీతభత్యాల విషయంలో బకాయిలను వెంటనే చెల్లించాలని, దీనిపై రాష్ట్ర సుగర్ కేన్ డైరెక్టర్‌ను శివంశర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బొలిశెట్టి సత్యనారాయణ, గుంటూరు నరసింహమూర్తి, గుంటూరు భారతి తదితరులు పాల్గొన్నారు.

# రాంప్రసాద్ నాయక్‌కు అంతర్జాతీయ పురస్కారం

-అభినందించిన వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు



రాంప్రసాద్‌ను అభినందిస్తున్న వీసీ నాగేశ్వర రావు

ఆంధ్రాయూనివర్శిటీ : ఆంధ్రవిశ్వవిద్యాలయంలో జియో ఇంజ నీరింగ్ విభాగం అధ్యాపకుడు రాంప్రసాద్ నాయక్‌కు అంతర్జాతీయ పురస్కారం లభించింది. ఇంటర్నేషనల్ జర్నల్ ఫర్ రీసెర్చ్ అండర్ లేటరల్ ఏక్సక్ సంస్థ 2018 సంవత్సరానికి రాంప్రసాద్ నాయక్ దేశవతును ఉత్తర పరిశోధకుడు అవార్డుతో సత్కరించింది. ఇటీవల చెన్నైలో జరిగి ఒక కార్యక్రమంలో ఈ అవార్డును అందజేశారు. వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు తన కార్యాలయంలో రాంప్రసాద్ నాయక్‌ను అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విశిష్ట పరిశోధనలు నిర్వహించాలన్నారు. కార్యక్రమంలో జియో ఇంజనీరింగ్ విభాగాధిపతి ఆచార్య జి.జయ శంకర్ తదితరులు పాల్గొన్నారు. పాడేరు మండలంలోని భూగర్భ జలాలు లభ్యతను రిమోట్ సెన్సింగ్ విధానాన్ని ఉపయోగించి గుర్తించిన పరిశోధనకుగాను ఈ అవార్డు లభించింది. డాక్టర్ రాంప్రసాద్ నాయక్ తన పోస్ట్ డాక్టరల్ రీసెర్చ్‌లో భాగంగా పాడేరు మండలంలో నీటి నిర్వహణ విధానాలుపై రిమోట్ సెన్సిస్, జియో ఫిజికల్ ఇన్ఫర్మేషన్ వ్యవస్థల , జిఐఎస్ టెక్నాలజీ సమన్వయంతో జరిపిన పరిశోధ జరిపారు. గిరిజన ప్రాంతాలలో నీటి లభ్యతను గుర్తించి, సక్రమంగా నిర్వహించడం వలన వారి అవసరాలు తీరడానికి వీలవుతుంది. అదే సమయంలో ఈ నీటిని సక్రమంగా వినియోగించి వారి ఆర్థిక పురోభివృద్ధికి కూడా ఉపకరిస్తుందని తన పరిశోధలో గుర్తించారు. పరిశుభ్రమైన త్రాగు నీరు గిరిజనులకు అందించడానికి ఈ పరిశోధన ఎంతో ఉపకరించింది. పాడేరు మండలంలో నేల స్వభావం, నేలలోని మూలకాలు శాతాలను గుర్తించి తదనుగుణంగా అనుకూలమైన పంటలను వేయడానికి అవసరమైన పరిశోధనలు సైతం జరిపారు. ఈ పరిశోధన పత్రాలు ప్రతిష్టాత్మకమైన ఎల్స్‌వేర్, స్ప్రింగర్స్ అంతర్జాతీయ జర్నల్స్‌లో ప్రచురితం అయ్యింది.

**నోటీసు**

**మహారాజశ్రీ గాజువాక ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**I.A.430/2018 in O.S.111/2018**

**పిటిషనరు :- లింగారెడ్డి (పాలూరి) గీత రి॥ బై GPA హోల్డరు డా॥ లింగారెడ్డి రాజశేఖర్‌రెడ్డి**

**రెస్పాండెంట్లు :- కొల్లూరి వెంకటేశ్వరరావు మరిఒక్కరు**

**To,**

**రెస్పాండెంట్లు:-**

**1)కొల్లూరి వెంకటేశ్వరరావు S/o. గోపాలకృష్ణయ్య**

**2) కొల్లూరి పద్మజ W/o. వెంకటేశ్వరరావు**

**ఇరువురు, డోరు నెం: 27-1-143, శ్రీనగర్, చినగంట్యాడ, విశాఖపట్నం-26.**

వాదిపై నెంబరు దావాను పర్మినెంటు ఇంజంక్షను నిమిత్తం ప్రతివాదులు పైని దాఖలు చేసియున్నారు. సదరు దావాలో టెంపరరీ ఇంజంక్షను నిమిత్తం పై నెంబరు పిటిషన్లు కూడా దాఖలు చేయగా సదరు పిటిషనులో రెస్పాండెంట్లు అయిన మీకు యిందు విషయమై ఎట్టి ఆక్షేపణలు ఉన్న ఎడల వాయిదా అయిన **తే 27-09-2018దీన** పగలు **10-30 గం॥లకు** ఖుద్దునగాని, వకీలు గారి ద్వారా గాని ఈ కోర్టులో హాజరయి కోర్టు వారి ఎదుట మనవి చేసుకోవలసినది. లేనియెడల సదరు విషయమై మీ పరోక్షమందు విచారించి తీర్మానము చేయుదురని ఇందుమూలంగా తెలియచేయడమైనది.

**పిటిషనరు తరపు న్యాయవాది**
**A.Prabhakar Reddy**
**Advocate**
**Flat No.002, Abhimanyu Apts,**
**East Point Colony,**
**Visakhapatnam-530017**
**Cell : 9949425399**

**నోటీసు**

**మహారాజశ్రీ గాజువాక ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

**I.A.432/2018 in O.S.112/2018**

**పిటిషనరు :- పాలూరు విజయలక్ష్మి రి॥ బై GPA హోల్డరు డా॥ లింగారెడ్డి రాజశేఖర్‌రెడ్డి**

**రెస్పాండెంట్లు :- కొల్లూరి వెంకటేశ్వరరావు మరిఒక్కరు**

**To,**

**రెస్పాండెంట్లు:-**

**1)కొల్లూరి వెంకటేశ్వరరావు S/o. గోపాలకృష్ణయ్య**

**2) కొల్లూరి పద్మజ W/o. వెంకటేశ్వరరావు**

**ఇరువురు, డోరు నెం: 27-1-143, శ్రీనగర్, చినగంట్యాడ, విశాఖపట్నం-26.**

వాదిపై నెంబరు దావాను పర్మినెంటు ఇంజంక్షను నిమిత్తం ప్రతివాదులు పైని దాఖలు చేసియున్నారు. సదరు దావాలో టెంపరరీ ఇంజంక్షను నిమిత్తం పై నెంబరు పిటిషన్లు కూడా దాఖలు చేయగా సదరు పిటిషనులో రెస్పాండెంట్లు అయిన మీకు యిందు విషయమై ఎట్టి ఆక్షేపణలు ఉన్న ఎడల వాయిదా అయిన **తే 27-09-2018దీన** పగలు **10-30 గం॥లకు** ఖుద్దునగాని, వకీలు గారి ద్వారా గాని ఈ కోర్టులో హాజరయి కోర్టు వారి ఎదుట మనవి చేసుకోవలసినది. లేనియెడల సదరు విషయమై మీ పరోక్షమందు విచారించి తీర్మానము చేయుదురని ఇందుమూలంగా తెలియచేయడమైనది.

**పిటిషనరు తరపు న్యాయవాది**
**A.Prabhakar Reddy**
**Advocate**
**Flat No.002, Abhimanyu Apts,**
**East Point Colony,**
**Visakhapatnam-530017**
**Cell : 9949425399**

# మహిళలంతా జగనన్నకు హారతులతో స్వాగతం పలకాలి

### 39వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పప్పల సునీత


విశాఖపట్నం : మహిళలకు రిజర్వేషన్లు ఇవ్వడంలో తెలుగుదేశం పార్టీ విఫలం

అయ్యిందని 39వ వార్డు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు పప్పల సునీత అన్నారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్రకు మహిళలంతా పాల్గొని జగనన్నకు హారతులు ఇచ్చి స్వాగతం పలకాలని ఇంటింటికి వెళ్ళి మహిళలకు బొట్టు పెట్టారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుత తెలుగుదేశం పార్టీ మహిళలను ఎన్నో ఇబ్బందులకు గురిచేస్తుందని అన్నారు. కీర్తిశేషులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో మహిళలకు అన్ని రంగాల్లో ప్రథమ స్థానం ఉండేందని అన్నారు. మహిళలంతా కలసి జగనన్నను ముఖ్యమంత్రి చేయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో రూప, చిట్టితల్లి, ఎ. మాలతి, రాజు, రత్నం, తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడలో 15వ తేదీన జరుగు మహాగర్జన సభకు హాజరుకావాలి



విశాఖపట్నం: విజయవాడలో ఈ నెల 15వ తేదీన సిపిఎం, సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో జరుగు మహాగర్జన సభకు హాజరుకావాలని సిపిఎం పార్టీ కంచరపాలెం జోన్ కార్యదర్శి బి. పద్మ, 36వ వార్డు మాజీ కార్పొరేటర్ బొట్టా ఈశ్వరమ్మ కోరారు. ఈ సందర్భంగా 39వ వార్డులో పాదయాత్ర చేస్తు ఇంటింటా తిరిగి కరపత్రాలను పంపిణి చేశారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు తీవ్ర అన్యాయం చేస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఎన్నో వాగ్ధానాలను చేసారని ఇప్పుడు వాటిని విస్మరిస్తున్నారని అన్నారు. నూతన రాజకీయ ప్రత్యమ్నాయం కావాలని అందుకు సిపిఎం పార్టీ ముందుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్. అప్పలరాజు, ఎస్. ఆదిలక్ష్మీ, కె. చంద్రకళ, ఎస్. ఆంజనేయులు, రామారావు నాగరాజు, ఎన్. సింహాచలం, బి. సింహాచలం, బి. ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల పరిశీలన

యానాం: వైఎస్ఆర్ బోటానికల్ గార్డెన్‌లో కోట్లాది రూపాయల వ్యయంతో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు పరిశీలించారు. రూ. 6 కోట్ల వ్యయంతో చేపడుతున్న లేజర్ షో నిర్మాణ పనులను పరిశీలించి సత్వరం పూర్తిచేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. సావిత్రినగర్‌లో రూ. 20 కోట్ల వ్యయంతో జరుగుతున్న ఫిషింగ్ హార్బర్ పనులను పరిశీలించి త్వరితగతిన నిర్మాణ పనులు పూర్తిచేయాలని ఏ క్షణానైనా పుదుచ్చేరి ముఖ్యమంత్రి వి, నారాయణసామి యానాం పర్యటనకు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఈ పనులను ప్రారంబించేందుకు ఏర్పాట్లు చేయవలసి ఉందన్నారు. ఆలస్యంచేస్తే సంబంధితులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులను హెచ్చరించారు.

## విద్యార్థినిలకు అవగాహన సదస్సు

తాళ్లరేవు: విద్యార్థినిలు చిన్నతనం నుండి క్రమశిక్షణతో విద్యా వికాసం అలవాటు చేసుకోవడం ద్వారా ఉన్నత స్థానాలను అధిరోహించవచ్చునని వ్యక్తిత్వ వికాస నిపుణుడు దారపు నాగిరెడ్డి అన్నారు. సొల్లంగిపేటలోని బాలికల గురుకుల పాఠశాలలో మానసిక వక్తిత్వ వికాసంపై జరిగిన అవగాహన సదస్సులో ఆయన విద్యార్థినిలనుద్ధేశించి మాట్లాడారు. ప్రశాంత జీవితాన్ని గడపడానికి క్రమపద్ధతిలో విద్యను అభ్యసించడం ప్రతిఒక్కరి చేతులో ఉంటుందన్నారు. చదువుపై పట్టుదల ఏకగ్రత ఉంచాలని సూచించారు. సుమారు మూడు గంటలపాటు జరిగిన ఈ సదస్సులో మార్కెట్ కమిటీ చైర్మన్ మందాల గంగ సూర్యనారాయణ, టిడిపి నేత బత్తుల రాము, పాఠశాల ప్రిన్సిపాల్ రాంప్రసాద్, న్యాయవాది ఎడ్ల కుటుంబరావు, ఐ. రవి. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసమస్యలపై ప్రజలముందుకు అధికారులు

యానాం: పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడి ఆదేశాలమేరకు గ్రామ సమయస్యల పరిష్కారంపై ప్రజల ముందుకు అధికారులు గ్రామాలల్లో పర్యటించారు. శనివారం ఉదయం పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావు ఆధ్వర్యంలో అధికారుల బృందం సైకిళ్ళపై గ్రామాలలో పర్యటించారు. స్థానిక యుకెవి నగర్, భీమ్‌నగర్, ఏటిగట్టు రోడ్డు మార్గంలోని నివసిస్తున్న ప్రతి ఇంటికి వెళ్ళి వారియొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ఉన్న సమస్యలపై త్రాగునీరు, డ్రైనేజీ, శుభ్రదతలపై అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రజలు చెప్పిన ప్రతివిషయాన్ని అధికారులు నోట్ చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా పనులశాఖ ఇఇ రాందాసు, సిఐ గిడ్ల సత్య నారా యణ, ఆర్ఎఐ కార్యాలయం సూపరింటెండెం ట్ పి. సూర్యనారాయణ, రేఖాడి కృష్ణమూర్తి, ప లువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన హైకోర్టు జడ్జి

పిఠాపురం : మండలంలోని నరసింగపురం గ్రామంలో హైకోర్టు జడ్జి బాలయోగి అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ ఆశయాలను ప్రతీ ఒక్కరూ పాటించాలని, ప్రతీ ఒక్కరూ సమజాశ్రేయస్సుకోరకు పాటుపడాలని, అందరూ విద్యాబుద్ధులు అలవర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ 24వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ఖండవ్లి లోవరాజు, న్యాయవాది బంగారు రామకృష్ణ, ప్రసన్నకుమార్, అధిక సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

# దోమలపై దండయాత్ర




అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం గ్రామపంచాయతీ ఆద్వర్యంలో శనివారము స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా దోమలపై దండయాత్ర కార్యక్రమాన్ని పంచాయతీ స్పెషల్ ఆఫీసర్, మండల తహశీల్దారు శ్రీమతి సుజాత గారు పారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇటీవల వర్షముల ప్రభావంచే గ్రామాలలో ప్రభలుత్నున అంటువ్యాధులు దృష్యా దోమల నివారణపై ప్రతీ ఒక్కరు తమ పరిసరాలను శుభ్రముగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలో డ్రైనేజీలలో దోమల నివారణ మందును పిచికారి చేసారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ రామ్ శ్రీనివాస్, మాజీ గ్రామ సర్పంచి రాజాల.గంగాభవాణి, టీడీపీ టౌన్ ప్రెసిడెంట్ వీర్ల.సూరిబాబు, మండల వైస్ ప్రెసిడెంట్ బొమ్మిడి.సత్తిబాబు, బండారు. రాంబాబు, అంగనవాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా మహా విశాఖ నగరంలో ప్రవేశ ద్వారమైన నరవ వద్ద జగన్‌మోహన్‌రెడ్డికి స్వాగతం పలుకుతూ ఆయన అడుగులో అడుగేస్తూ వైకాపా కుటుంబంతో తన అనుభవాలను పంచుకున్న నగర జనరల్ సెక్రటరీ బొడ్డేటి అనూరాధ.

# అన్ని ప్రభుత్వ సేవలు ఆన్‌లైన్‌లోనే

### బడుగు సుబ్బాయమ్మ



రావులపాలెం: విభిన్న ప్రతిభావంతుల తల్లిదండ్రులకు అవగాహనా సదస్సు స్థానిక పారా సంస్థ ఆధ్వర్యంలో బడుగు సుబ్బాయమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఇగ్నేషియస్ పాల్గొన్నారు. ఈ సందర్భముగా సుబ్బాయమ్మ మాట్లాడుతూ విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు, ఉపకరణాలు ఏవిధంగా పొందాలో వివరించారు. గతంలో దరఖాస్తురూపంలో అధికారులకు ఇవ్వవలసి వచ్చేదని, ప్రస్తుతం ప్రభుత్వం అన్ని ఆన్‌లైన్ చేయడంతో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకుంటే సరిపోతుందని తెలిపారు. మూడు చక్రాల బండ్లు, స్కాలర్‌షిప్‌లు, వివాహ ప్రోత్సాహాలు పారా ఆధ్వర్యంలో చాయ్ ఎల్ ఎఫ్ ఆర్థిక సహాయంతో సహాయం చేస్తామని, అవసరమైన వార్కి వైద్య సదుపాయం, ఫిజియోథెరిపి సేవలను అందించడం జరుగుతుందని తెలిపారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిపుచ్చుకుంటూ అభివృద్ది చెందాలని ఆకాంక్షించారు. పిల్లల పట్ల తల్లిదండ్రులు బాధ్యత కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో పారా సిబ్బంది సంధ్య, జగదీష్‌లు పాల్గొన్నారు.







# జగన్‌ను కలిసిన చిన్ననాటి స్నేహితులు


ఫైల్ ఫోటో

విశాఖపట్నం : ప్రజాసంకల్పయాత్రలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి సంఘీభావం తెలడపడానికి ఆయన స్కూల్ మిత్రులు హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వచ్చారు. ప్రజాసంకల్పయాత్ర 257వ రోజులో భాగంగా వైఎస్ జగన్ శనివారం కొత్తపాలెం దగ్గర విశాఖపట్నంలో ప్రవేశించారు. ఈ సందర్భంగా 1991 బ్యాచ్ హైదరాబాద్ పబ్లిక్ స్కూల్‌కు చెందిన 30మంది పూర్వ విద్యార్థులు వైఎస్ జగన్‌కు స్వాగతం పలకడానికి వచ్చారు. స్కూల్‌లో విద్యార్థి దశ నుంచే నాయకత్వ లక్షనాలున్న వైఎస్ జగన్‌ను ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చూడాలని వారందరూ ఆకాంక్షించారు. ఉక్కు నగరంలో ప్రవేశించిన వైఎస్ జగన్‌కు స్వాగతం పలికేందుకు విశాఖవాసులు భారీగా తస్కూల్లో వైఎస్ జగన్‌ది సంచలన రికార్డు రలివచ్చారు.

**హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లోనే అదో రికార్డు :**

1వ తరగతి నుంచి 12వ తరగతి వరకు వైఎస్ జగన్ క్లాస్ కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వహించారని, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్ చరిత్రలోనే అదో సంచలన రికార్డు అని వైఎస్ జగన్ క్లాస్‌మెట్స్ పేర్కొన్నారు. మొదటి తరగతి నుంచే వైఎస్ జగన్‌కు నాయకత్వ లక్షణాన్నాయని, ఆయన బిల్ట్ ఇన్ లీడర్ అని అభివర్ణించారు. వైఎస్ జగన్‌ని చూస్తుంటే తామందరికి చాలా గర్వంగా ఉందన్నారు. తాను గ్రీన్ హౌస్ కెప్టెన్‌గా, వైఎస్ జగన్ రెడ్ హౌస్ కెప్టెన్, రామారావు బ్లూ హౌస్ కెప్టెన్‌గా వ్యవహరించామని 27 ఏళ్ల కిందటి విషయాలను జగన్ స్నేహితుడు ఒకరు గుర్తు చేసుకున్నారు. తాము ముగ్గురం హౌస్ కెప్టెన్‌లుగా వ్యవహరించామన్నారు. వైఎస్ జగన్ నాగార్జునా హౌస్‌కి కెప్టెన్‌గా వ్యవహరించి ఆల్‌రౌండర్ షీల్డ్ తీసుకున్నారన్నారని చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. వైఎస్ జగన్‌కు ఎల్లవేళలా అండగా ఉంటామని వారు పేర్కొన్నారు.

# ఈ నెల 16న విజయనగరంలోకి ప్రజాసంకల్పయాత్ర

విశాఖపట్నం: ఆంధ్రప్రదేశ్ ప్రతిపక్షనేత, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన ప్రజాసంకల్పయాత్ర విశాఖపట్నం జిల్లాలో దిగ్విజయంగా సాగింది. ఈ నెల 16న విజయనగరంలోకి వైఎస్ జగన్ పాదయాత్ర ప్రవేశించనుంది.

రాష్ట్రంలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులు, తదితర అంశాలపై చర్చించేందుకు పలు సంఘాలు, న్యాయవాదులు, పార్టీ కార్యకర్తలతో వైఎస్ జగన్ భేటి ఉంటుందని ఆ పార్టీ రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి తెలిపారు.

ఈ సమావేశానికి 175 అసెంబ్లీ, 25 పార్లమెంటరీ నియోజకవర్గాల సమన్వయకర్తలు, కో ఆర్డినేటర్లు హాజరవుతారన్నారు.

# జగన్ బహిరంగ సభ ఏర్పాట్లలో నగర కేడర్

**- ఉక్కు బలంతో, సాగరఘోషతో భారీ బహిరంగ సభ**

**- కంచరపాలెం మెట్టు వద్ద ఏర్పాట్లు పర్యవేక్షించిన కేకే రాజు, డా. పి.వి. రమణమూర్తి**





విశాఖ సిటీ : జననేత జగన్మోహన్ రెడ్డి ప్రజా సంకల్పయాత్ర విశాఖ మహానగరానికి చేరుకుంది. ఉక్కు బలంతో, సాగరఘోషతో జగన్ యాత్రకు ప్రజలు జేజేలు పలికారు. ఇదే ఉత్సాహంతో నేడు కంచరపాలెం మెట్టు వేదికగా జగన్ మోహన్ రెడ్డి బహిరంగ సభలో తన వాడిని, వేడిని చాటనున్నారు. ఈ బహిరంగ సభ ఏర్పాట్లను నగర నాయకులు పర్యవేక్షిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం సాయంత్రం ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె. రాజు, డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి, నగర జనరల్ సెక్రటరీ బొడ్డేచి అనూరాధ, తదితరులు కంచరపాలెం మెట్టు వద్దకు చేరుకుని ఏర్పాట్లను పర్యవేక్షించారు. సభకు హాజరు కానున్న వైకాపా అభిమానులు, కార్యకర్తలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

డాక్టర్ పి.వి. రమణమూర్తి ఆధ్వర్యంలో వైకాపా అభిమానులు, కార్యకర్తలు సుమారు 5,000 మంది పైచిలుకు హాజరు కావాలని పిలుపునిచ్చారు. వీరంతా ఉదయం స్థానిక కళా ఆసుపత్రి ప్రాంగణం నుండి నేల వేషాలు, ఊరేగింపులతో బయలుదేరి కంచరపాలెం మెట్టు వద్దకు చేరుకుని వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి సంఘీభావం తెలపనున్నారు.

# గ్రేటర్‌లో జగన్ తొలి అడుగు అదుర్స్













**మొదటి పేజీ తరువాయి**

2916.8 కి.మి. పాదయాత్ర పూర్తి చేశారు. శనివారం జెర్రిపోతులపాలెం శివారులని శిబిరం వద్ద ప్రారంభమైన యాత్రకు పెద్ద సంఖ్యలో తరలి వచ్చిన అభిమానులు, పార్టీ కార్యకర్తలు సంఘీభావం ప్రకటించారు.

స్థానిక సమస్యలపై మొర

పాదయాత్ర ప్రారంభంలో జెర్రిపోతులపాలెంలో జగన్‌ను కలుసుకున్న స్థానికులు తమ సమస్యలు మొర పెట్టుకున్నారు. రాష్ట్రంలో టిడీపీ అధికారం చేపట్టాక తాము పడుతున్న కష్టాలను వారు జననేత వద్ద ఏకరువు పెట్టారు. గ్రామంలో ఎలాంటి అభివృద్ధి పనులు చేపట్టకపోగా, ఎడాపెడా పన్నులు మాత్రం వేస్తున్నారని జెర్రిపోతులపాలెం వాసులు ఆక్షేపించారు.

భూములు లాక్కుంటున్నారు

మరోవైపు దళితులు కూడా జననేతను కలిసి తమ బాధలు చెప్పుకున్నారు. తమ భూమిని టీడీపీ నాయకులు కబ్జా చేశారని ఆరోపించిన వారు, ఎలాగైనా వాటిని తిరిగి ఇప్పించాలని వేడుకున్నారు.

ఆదర్శ మహిళా రైతు భేటీ

ఇంకా ఆదర్శ మహిళా రైతు కూడా వైఎస్ జగన్‌ను కలిశారు. వ్యవసాయ రంగంలో ఎనలేని కృషి చేసిన అరుణ అణ అనే మహిళా రైతును 2005లో మహానేత వైఎస్సార్ ఆదర్శరైతు అవార్డుతో సత్కరించారు. ఆ అవార్డుతో సహా శనివారం జననేతను కలుసుకున్న ఆమె, అప్పటి జ్ఞాపకాలు నెమరువేసుకున్నారు. వ్యవసాయ రంగానికి ఎంతో ప్రోత్సాహం ఇచ్చిన మహానేత వైఎస్సార్ అని ఆమె స్మరించారు.

మరోవైపు విశ్రాంత వ్యవసాయ విస్తరణాధికారి

కె.వి. నికేశ్వరరావు కూడా జగన్‌ను కలిశారు. నాడు మహానేత వైఎస్సార్ హయాంలో పొలంబడి కార్యక్రమంలో పెందుర్తి మండలం, గవరపాలెంలో ఆయన 30మంది మహిళా రైతులను ప్రోత్సహించారు. అందుకు అప్పటి సీఎం నుంచి ప్రశంసలు కూడా అందుకున్నారు. పాదయాత్రలో జననేతను కలిసిన నికేశ్వరరావు యాత్రకు సంఘిభావం ప్రకటించారు. మహానేత వైఎస్సార్ రైతు బాంధవుడని ఆయన గుర్తు చేశారు.

పెదనరవలో బ్రహ్మరథం

పాదయాత్ర పెదనరవ చేరుకోగా అక్కడి ప్రజలు జగనన్నకు బ్రహ్మరథం పట్టారు. చిన్నా, పెద్దా అంతా తరలి వచ్చి ఆయనను స్వాగతించారు. జననేతు చూసేందుకు మహిళలు, విద్యార్థులు రహదారులపై బారులు తీరారు. అంతేకాక వందలాది మంది ఆయనతో కలిసి అడుగలో అడుగు వేశారు.







ఉత్తర నియోజకవర్గంలో మోటార్ బైక్ ర్యాలీని నిర్వహిస్తున్న ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె. రాజు, 40వ వార్డు అధ్యక్షుడు బుజ్జి వెంకట రెడ్డి, అభిమానులు, కార్యకర్తలు, నాయకులు



# జనసేన వైపు మంగపతి చూపు!



విశాఖ సిటీః దివంగత నేత డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ పార్టీలో ఉత్తరావల్లి నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొంది నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తూ రాజశేఖర్ రెడ్డి మన్ననలను అందుకున్న పూడి మంగపతి రావు జనసేనా పార్టీలోకి చేరుతారనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. రూరల్ ప్రాంతమైన మాడుగుల, కె. కోటపాడు, చీడికాడ, ఉత్తరావల్లి తదితర మండలాలు బలమైన సామాజిక వర్గానికి చెందిన పూడి మంగపతి రావు ప్రజల మన్ననలను పుష్కలంగా ఆందుకున్నారు. సామాజికవర్గంతోపాటు రాజకీయ ప్రాబల్యం కలిగిన కుటుంబంగా మంగపతి రావు కుటుంబానికి ఆయా మండలాలలలో మంచి గుర్తింపే ఉంది. మంగపతి కుటుంబ పెద్దలు కె. కోటపాడు మండలంలో ప్రభుత్వ కార్యాలయాలకు అవసరమైన తమ సొంత భూములను ఉచితంగా దానం చేసిన, దాతృత్వం కలిగిన కుటుంబంగా స్థానికులు చెప్పుకుంటున్నారు.

రాజశేఖర్ రెడ్డి మరణానంతరం వైఎస్ ఆర్ కాంగ్రెస్ పార్టీలో రూరల్ ప్రాంతంలో క్రియాశీలకంగా జగన్‌కు తోడునీడగా ఉంటూ మాడుగుల నియోజకవర్గ సమన్వయకర్తగా పార్టీ అభివృద్ధికి విశేష కృషి చేశారు. 2014 ఎన్నికల్లో అప్పటి సమీకరణల ప్రకారం మంగపతి స్థానంలో బూడి ముత్యాలనాయుడుకు టికెట్ కేటాయిస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. అధిష్టానం నిర్ణయమే శిరోధార్యంగా భావించిన పూడి మంగపతి రావు ఎమ్మెల్యే అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు గెలుపునకు సహకరించారు. ఈ ఎన్నికల్లో బూడి ముత్యాల నాయుడు గెలుపొందిన విషయం విదితమే. తరువాత కాలంలో మాడుగుల నియోజకవర్గ సమన్వయకర్తగా ఉన్న పూడి మంగపతి రావుని అధినేత జగన్ మోహన్ రెడ్డి తప్పించారనే బాధతోనే కొంతకాలం పార్టీకి దూరంగా స్తబ్దుగా ఉండిపోయారు. ఏ పార్టీ పేరు చెప్పకుండానే నియోజకవర్గంలో మాత్రం గ్రామ గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకమై వారి కష్ట సుఖాలలో పాలుపంచుకుంటున్నారు. ఇటీవల కాలంలో తన రాజకీయ భవిష్యత్తుపై ఏదో ఒక నిర్ణయం తీసుకుందామనే ఉద్దేశ్యంతో ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ సమీకరణలకనుగుణంగా జనసేన పార్టీలో చేరతారనే ఉహాగానాలు వెలువడుతున్నాయి. ఇప్పటికే పూడి మంగపతి రావు కొంతమంది జనసేన పార్టీ పెద్దలను కలవడం జరిగిందని విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇప్పటికే మాడుగుల నియోజకవర్గంలో ఉన్న కె. కోటపాడు మండలం తాడివలస గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణను ప్రారంభించి నియోజకవర్గం మొత్తం ప్రజాభిప్రాయ సేకరణ చేస్తామని పూడి మంగపతి వర్గీయులు తెలియజేశారు.



మాజీ మంత్రి, రాజ్యసభ సభ్యుడైన నందమూరి హరికృష్ణ ఇటీవల రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన విషయం విదితమే. శనివారం హైదరాబాద్‌లో ఆయన నివాసంలో హరికృష్ణ పటం వద్ద పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటిస్తున్న ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు

### 10న బంద్‌కు పార్టీ రహితంగా సహకరించండి

**ఏపీ పీసీసీ చీఫ్ రఘువీరారెడ్డి**

హైదరాబాద్: ఈ నెల 10న అఖిల భారత కాంగ్రెస్ పార్టీ భారత్ బంద్‌కు పిలుపునిచ్చిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లో బంద్ నిర్వహిస్తామని పీసీసీ చీఫ్ రఘువీరా రెడ్డి స్పష్టం చేశారు. భాజపా మినహా అన్ని రాజకీయ పక్షాలు కలిసి రావాలని ఆయన కోరారు. ప్రజలు, వ్యాపారులు, ఇతర వాణిజ్య సంస్థలు బంద్‌కు సహకరించాలన్నారు. నరేంద్రమోదీ ప్రధానిగా ఎన్డీఏ సర్కారు వచ్చాక ధరలు విపరీతంగా పెరిగాయని రఘువీరా తెలిపారు. పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గిస్తామని చెప్పి అంతకంతకు పెంచారని ఆరోపించారు. కేవలం పెట్రోల్, డీజిల్ పైనే రూ.11వేల కోట్లు ప్రజల నుంచి పన్నుల రూపేణా లూటీ చేశారని విమర్శించారు. జీడీపీ పెంచుతామని చెప్పి... గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు పెంచారన్నారు. ఎన్నికల హామీని నిలబెట్టుకొని ఆ రెండింటి ధరలు తగ్గించాలన్నారు. ఆయిల్ ధరలను కూడా జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు.





LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750







చిన్నమొత్తాల పన్ను చెల్లింపుదారుల ప్రయోజనార్థం 21 జూలై, 2018న జరిగిన జిఎస్‌టి కౌన్సిల్ తమ 28వ సమావేశంలో జిఎస్‌టి చట్టాలలో చాలా మార్పులను సిఫారసు చేసింది. కొన్ని ముఖ్యమైన చర్యలు:- అవి

కాంపోజిషన్ పథకం కోసం ఎంచుకొనుటకు టర్నోవర్ గరిష్ట పరిమితి రూ. 1 కోటి నుండి రూ. 1.5 కోట్ల వరకు పెంచబడింది.

కాంపోజిషన్ డీలర్లు ఇంతకుముందు ఆర్థిక సంవత్సరంలో టర్నోవర్‌లో 10% మించని విలువ వరకు లేదా రూ. 5 లక్షల వరకు ఏది ఎక్కువైతే దాని సేవలను (రెస్టారెంట్ సర్వీసులు కానివి) సరఫరా సేవలు చేయుటకు అనుమతించవలెను.

నమోదేతర సరఫరాదారుల నుండి సరఫరాల స్వీకరణపై రివర్స్ ఛార్జ్ మెకానిజంపై జిఎస్‌టి విధింపు జిఎస్‌టి కౌన్సిల్ సిఫారసు చేసిన విధంగా నిర్దేశిత వస్తువులు లేదా సేవలు లేదా నమోదిత వ్యక్తుల కొన్ని గుర్తించిన శ్రేణుల విషయంలో రెండింటికీ వర్తిస్తుంది.

అస్సాం, అరుణాచల్‌ప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, మేఘాలయ, సిక్కిం మరియు ఉత్తరాఖండ్ రాష్ట్రాలలో నమోదు కోసం ప్రవేశ మినహాయింపు పరిమితి రూ. 10 లక్షల నుండి రూ. 20 లక్షల వరకు పెంచబడింది.

నమోదు రద్దు సమయంలో నమోదును తాత్కాలికంగా నిలిపివేయుట పురోగతిలో ఉంది, అందువలన చట్టం క్రింద పన్ను చెల్లింపుదారు నిరంతర వర్తింపుతో ఉపశమనం పొందుతారు.

ఇన్‌పుట్స్ రిటర్న్ మరియు జాబ్‌వర్క్‌పై పంపిన మూలధన వస్తువులు వరుసగా ఒక సంవత్సర కాలం మరియు రెండు సంవత్సరాల వరకు కాలపరిమితిని పెంచుటకు కమిషనర్‌ను నియమించుట.

సరళించిన జిఎస్‌టి రిటర్న్: జిఎస్‌టి కౌన్సిల్ తమ 28వ సమావేశంలో కొత్త సరళీకృత రిటర్న్ ఫార్మాట్స్‌ను కూడా ఆమోదించింది. చిన్నమొత్తాల పన్ను చెల్లింపుదారుల ప్రయోజనాలను చేర్చింది.

- జిఎస్‌టి కౌన్సిల్ ఇచ్చిన సదుపాయంగా రూ. 5 కోట్ల కంటే తక్కువ టర్నోవర్ కలిగిన చిన్న మొత్తాల పన్ను చెల్లింపుదార్ల కొరకు త్రైమాసిక రిటర్న్ దాఖలను ఆమోదించింది. త్రైమాసిక రిటర్న్ నెలవారీ చెల్లింపు సదుపాయంతో ప్రధాన రిటర్న్ మాదిరిగానే ఉంటుంది. అయితే రెండు రకాల నమోదిత వ్యక్తులు - బి2సి సరఫరాలు మాత్రమే చేసే చిన్న వర్తకులు లేదా బి2బి+బి2సి సరఫరాలు చేసే వారికి వర్తిస్తుంది. అట్టి పన్ను చెల్లింపుదార్ల కోసం సహజ్ మరియు సుగమ్ అని పిలువబడే సరళీకృత రిటర్న్‌లు రూపొందించబడినవి. అందులో రెగ్యులర్ రిటర్న్‌లో దాఖలు చేసే వాటికంటే తక్కువ వివరాలు ఉంటాయి.
- నిల్ రిటర్న్ దాఖలు చేసేవారు (కొనుగోలు లేదు మరియు అమ్మకం లేదు) ఎస్ఎమ్ఎస్ పంపడం ద్వారా రిటర్న్ దాఖలు చేసేందుకు సదుపాయం ఇవ్వబడుతుంది.
- పన్ను చెల్లింపుదార్లకు చేసిన మరియు పొందిన సరఫరాల స్వభావం ప్రాతిపదికన అతని ప్రొఫైల్ రూపొందించుకునేందుకు సదుపాయం ఉంది. పన్ను చెల్లింపుదారు రంగాల సమాచారం తెలియజేయాలి మరియు అతని ప్రొఫైల్‌పై ఆధారపడి ఉండే రిటర్న్‌లో పూర్తిచేయవల్సి ఉంటుంది.
- విక్రయదారుచే నిరంతరం ఇన్వాయిస్‌లు అప్‌లోడ్ చేయబడాలి మరియు ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ వినియోగించుకునేందుకు కొనుగోలుదారు నిరంతరం చూడగలిగేలా మరియు లాక్ చేయగలిగేలా ఉండాలి. ఈ ప్రక్రియ కొనుగోలుదారు అప్‌లోడ్ చేసిన మరియు విక్రయదారు అంగీకరించిన ఇన్వాయిస్‌ల ప్రాతిపదికన ఆటోమేటిక్‌గా పూర్తి చేసేందుకు రిటర్న్‌లోని చాలా భాగం నిశ్చయింపజేస్తుంది.
- కొత్త రిటర్న్ డిజైన్ ఇన్వాయిస్‌లో సవరణ కొరకు మరియు రిటర్న్‌లో దాఖలు చేసిన ఇతర వివరాల కొరకు కూడా సదుపాయాన్ని కల్పిస్తుంది. సవరణ రిటర్న్ అని పిలువబడే రిటర్న్ దాఖలు చేయడం ద్వారా సవరణ కొనసాగించబడుతుంది. వడ్డీ బకాయిని ఆదా చేసుకునేందుకు సహాయపడేందుకు ద్వారా జరిపేందుకు చెల్లింపు అనుమతించబడుతుంది.

సుమారు 90% మంది పన్ను చెల్లింపుదార్లు రూ. 5 కోట్ల కంటే తక్కువ టర్నోవర్ కలిగి ఉన్నారు మరియు ప్రతిపాదిత సరళీకృత చర్యల నుండి తగినంతగా వారు ప్రయోజనం పొందుతారు.

ఈ సవరణలు పార్లమెంట్ ద్వారా మరియు రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాల శాసన సభలలో శాసనాల ద్వారా సంబంధిత జిఎస్‌టి చట్టాలలో మార్పులు చేసిన తరువాత అమలులోకి వస్తాయి.

**జిఎస్‌టి - ఉత్తమమైన మరియు సరళమైన పన్ను**

సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఇన్‌డైరెక్ట్ ట్యాక్సెస్ అండ్ కస్టమ్స్ మరియు
రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల వాణిజ్య పన్నుల శాఖలు
www.cbic.gov.in, www.cbec-gst.gov.in

davp 15502/13/0030/1819




Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com